www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 26 బుధవారం, జూన్ 10, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# మహిళా సాధికారతకు మరో అడుగు

## మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ



- ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు పెద్దపీట
- వారిని కోటీశ్వరులను చేసే పనిలో వెనకడుగు లేదు
- మహిళల స్ఫూర్తితోనే తమ ప్రజాపాలన సాగుతోంది
- వారి దెబ్బకే కొందరు ఫామ్‌హౌజ్‌కు పరిమితం అయ్యారు
- కెసిఆర్ హయాంలో మంత్రి పదవులు కూడా ఇవ్వలేదు
- బిజెపి కనీసం మహిళకు అధ్యక్ష పదవి ఇవ్వలేదు
- పరేడ్ గ్రౌండ్స్ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 9 :**మహిళా సాధికారతకు తమ సర్కార్ మరో కీలక అడుగు వేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం.. మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. మహిళా శక్తి పథకం కింద 553 బస్సులు పంపిణీ చేశామని వ్యాఖ్యానించారు. మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ అని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో బస్సులను సీఎం ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి తొలి మహిళా రాష్ట్రపతిని అందించింది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బీజేపీ అధ్యక్ష పదవిని ఒక్కసారైనా మహిళకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలోని తొలి ఐదేళ్లలో ఒక్క మహిళకైనా మంత్రి

మిగతా2లో...



# నైరుతి ఆగమనంతో పలకరించిన తొలకరి

## - హైదరాబాద్ నగరంలో ఉరుములతో భారీ వర్షం

**హైదరాబాద్,జూన్ 9 :** తొలకరి పలకరించింది. నైరుతి ప్రవేశంతో హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసింది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. నగరంలో పలు చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలుల

మిగతా2లో...

# బాసరలో విషాద ఘటన

- గోదావరిలోకి దిగి ముగ్గురు గల్లంతు
- హైదరాబాద్‌కు చెందిన అన్నదమ్ములుగా గుర్తింపు


**నిర్మల్,జూన్ 9 :** బాసరలో మంగళ వారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జ్ఞాన సరస్వతి

మిగతా2లో...



# దేశ ద్రోహులకు స్థానం లేదు

- భారత్ ధర్మసత్రం కాదు
- లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్



2లో

# ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

- ధనిక రాష్ట్రాన్ని అప్పులకుప్ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని బిఆర్ఎస్ ఆలోచించలేదు
- ఇచ్చిన హామీ మేరకు ఇప్పటి వరకు 76వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
- తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరలకు కొంటున్న ఘనత మాదే
- జనగామ జిల్లా పర్యటనలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 9 :** ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర మంత్రివర్గం 18 గంటలు పనిచేస్తుంటే.. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఏదో ఒక అభాండం వేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే అంతా ఖాళీ చేసిపోయారని మండిపడ్డారు.

మిగతా2లో...

# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

- మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా...
- 8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు
- హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి
- ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహి విమర్శలు
- మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్ఏ
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,జూన్ 9 :** తెలం గాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాల యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో

మిగతా2లో...

# పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

## పేదల ఆశలు నెరేవరుస్తున్న ప్రజా ప్రభుత్వం

## అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన పొంగులేటి




**భద్రాద్రి,జూన్ 9 :** గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అందులో కేవలం అశ్వారావుపేట నియోజకవర్గానికే నాలుగు వేల ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చివరి పేదవాడి వరకూ లబ్ధి చేకూరుస్తామని చెప్తూ,

మిగతా2లో...



# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

## మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు


**భువనగిరి,జూన్ 9 :** తెలంగాణలో ధాన్యం కొనుగోలు వ్యవహారంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. భువనగిరి మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ధాన్యం దిగుబడుల అంచనాలను రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కేంద్రానికి సరైన ఇండెంట్ పంపలేకపోయిందని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేంద్రం నిర్వహించదని, రాష్ట్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రమే రీయింబర్స్‌మెంట్ ఇస్తుందని స్పష్టంచేశారు. దేశవ్యాప్త ధాన్యం సేకరణలో దాదాపు

మిగతా2లో...

# కాంగ్రెస్‌కు ఊహించని షాక్

## - మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ

- అఫిడవిట్‌లో వివరాలు దాచారన్న కారణంతో తిరస్కరణ
- బిజెపి అడుగడుగనా ఓట్ చోరీకి పాల్పడుతోందన్న కాంగ్రెస్
- ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి



**భోపాల్,జూన్ 9 :** రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి భారీ ఝలక్ తగిలింది. ఆ పార్టీ తరఫున సీనియర్ నాయకు రాలు మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్‌ను ఈసీ తిరస్కరించింది. ఆమె మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేషన్ వేశారు. మీనాక్షి నటరాజన్‌పై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ఆమె తన ఆస్తుల వివరాల్ని సరిగ్గా వెల్లడించలేదని, అలాగే, తనపై తెలంగాణలో దాఖలైన క్రిమినల్ కేసు వివరాల్ని కూడా నామినేషన్‌లో పేర్కొ లేదని బీజేపీ ఫిర్యాదు చేసింది. నామినేషన్ పరిశీలన సందర్భంగా

మిగతా2లో...

# బాసరలో విషాద ఘటన

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారి ఆలయానికి వెళ్లిన ముగ్గురు భక్తులు ప్రమాదవశాత్తూ గోదావరి నదిలో గల్లంతయ్యారు. హైదరాబాద్‌లోని కాచిగూడ చప్పల్ బజార్‌కు చెందిన ఓ కుటుంబం.. అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయానికి వెళ్లారు. అయితే, దర్శనానికి ముందు పుణ్యస్నానాలు ఆచరించేందుకు కుటుంబ సభ్యులు గోదావరి నదిలోకి దిగారు. లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో బాధిత కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. కాగా, గల్లంతైన చంద్రశేఖర్ (38), రామచందర్ (36), మల్లేశ్ కుమార్ (31) అన్నదమ్ములుగా తెలుస్తోంది. ఈ ప్రమాదాన్ని గమనించిన గజ ఈతగాళ్లు.. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్నదమ్ములు ముగ్గురు నీటిలో మునిగిపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారిని సురక్షితంగా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. మరోవైపు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి బయలుదేరారు.

# దేశ ద్రోహులకు స్థానం లేదు

**లక్నో,జూన్ 9 :**దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం లేని వారికి భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లఖ్‌నవూలో మంగళవారంనాడు జరిగిన శ్రీరామకథా మహోత్సవం ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శాలు యావద్దేశాన్ని ఏకం చేస్తున్నాయని చెప్పారు. 'భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదు. దేశ సంస్కృతి, వారసత్వం, విలువలను గౌరవించే వాళ్లు మాత్రమే ఇక్కడ గౌరవప్రదంగా జీవించవచ్చు. భారతదేశ స్ఫూర్తి, సంప్రదాయాలను అంగీకరించని వాళ్లకి ఇక్కడ స్థానం లేదు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామాయణ కాలానికి, నవీన భారతానికి మధ్య సారూప్యాన్ని వివరిస్తూ, దుష్టశక్తులు అధికారంలో ఉన్నప్పుడల్లా రాక్షసరాజు రావణాసురిడి కాలంలో ఏవిధంగా దుష్టశిక్షణ జరిగిందో అదే పునరావృత మవుతుందని అన్నారు. ÷శంలోని జనాభా మార్పు కోసం జరుగుతున్న కుట్రలో భాగమే 'లవ్ జిహాద్' అని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రామాయణ కాలంలో కూడా ఖాళీగా ఉన్న భూములను మారీచుడు, ఖరదూషణాది రాక్షసులు దురాక్రమణ చేసేవారని, ల్యాండ్ జిహాద్‌కు పాల్పడేవారని అన్నారు. ప్రతి యుగంలోనే దుష్టశక్తులు ఉంటాయని, అయితే సత్యం, మతం పరిరక్షణకు శ్రీరాముడు ఏవిధంగా పాటుపడ్డారో అందరూ తెలుసుకుని కర్తవ్యబద్ధులుకావాలని, అంతా ఐక్యంగా నిలవాలని అన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్‌లో అభివృద్ధి శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

భూమి లేని పేద ఆడబిడ్డల కోసం ఐదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాడు కేవలం పింక్ కలర్ పార్టీ వారికి మాత్రమే అందిన లబ్ది, నేడు ప్రతి పేదవాడికి చేరుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో మార్పుల గురించి ప్రస్తావిస్తూ అశ్వారావుపేటలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ కులమతాలకు, పేద ధనిక తారతమ్యం లేకుండా సుమారు 2300 మంది విద్యార్థులు చదువుకుంటారని చెప్పారు. దీనితో పాటు త్వరలోనే ఇక్కడ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అశ్వారావుపేటకు వంద పడకల ఆసుపత్రిని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. స్థానికంగా కొమురం భీమ్ అర్బన్ పార్క్ ప్రారంభం, పూసుకుంట కొండ రెడ్ల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పేదవాడి ప్రభుత్వమని, భవిష్యత్తులో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఊహించని షాక్

(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నామినేషన్ తిరస్కరిస్తున్నట్లు ఈసీ ప్రకటించింది. మీనాక్షి నామినేషన్ కోల్పోవడంతో ఈ రాజ్యసభ సీటు బీజేపీ వశం కానుంది. ఆ పార్టీ తరఫున నామినేషన్ వేసిన మహేశ్ కేవత్ రాజ్యసభకు ఎన్నిక కానున్నారు. దీంతో బీజేపీకి విజయం దక్కితే, కాంగ్రెస్ ఒక సీటు కోల్పోనుంది. తన నామినేషన్ తిరస్కరణకు గురికావడంపై మీనాక్షి స్పందించారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థల మీద బీజేపీ దాడిచేస్తోందన్నారు. సరైన బలం లేని చోట బీజేపీ అభ్యర్థిని నిలపడంలోనే ఆ పార్టీ వైఖరి, విధానం అర్థమవుతోందని ఆమె విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఇతర ఎన్నికల్లాగే, రాజ్యసభ ఎన్నికల్ని కూడా బీజేపీ ప్రభావితం చేస్తోందన్నారు. ఇది ఒక రాజ్యసభ సీటుకు సంబంధించిన అంశం కాదని, భారత ప్రజాస్వామ్యానికి సంబంధించిన అంశమని ఆమె వ్యాఖ్యానించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురికావడంపై తెలంగాణ సీఎం రేవంత్ స్పందించారు. ఇది కేంద్రం కుట్ర అని అభివర్ణించారు. మొన్న ఓటు చోరీ, ఇప్పుడు సీటు చోరీ అంటూ రేవంత్ అన్నారు. తెలంగాణలో మీనాక్షిపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని ఆయన తెలిపారు. ఈసీ నిర్ణయంపై చట్టపరంగా పోరాడుతామని, కోర్టులో కేసు వేస్తామన్నారు.


# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

50 శాతం తెలంగాణ నుంచే జరిగినప్పటికీ కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను తప్పు దారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. రైతుల సమస్యలను పక్కనబెట్టి, వాస్తవాలను దాచిపెడుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మూసి ప్రక్షాళన ప్రాజెక్టులు సీఎం రేవంత్ రెడ్డికి 'ఏటీఎం'లుగా మారాయని రాంచందర్ రావు సంచలన ఆరోపణలు చేశారు. తాము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదని, కేవలం 'గాంధీ సరోవర్' ప్రాజెక్టుకే తమ అభ్యంతరమని స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని, అలాగే కాళేశ్వరం అవినీతి అంశం లో కేసీఆర్‌ను కాపాడేందుకే ప్రభుత్వం కాలయాపన చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు.

# దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**- తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికుల దుర్మరణం**



**హైదరాబాద్,జూన్ 9 :**దుబాయ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మినీ బస్సు, ట్రక్కు ఢీ కొన్న ఘటనలో తెలంగాణకు చెందిన ముగ్గురు కార్మికులతో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళ్తే..దుబాయ్‌లోని అత్యంత రద్దీగా ఉండే ఎమిరేట్స్ రోడ్డుపై సోమవారం వేగంగా వస్తున్న మినీబస్సు ట్రక్కును ఢీకొనడంతో ఏడుగురు మృతి చెందగా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పోలీసులు హాస్పిటల్‌కు తరలించారు. మృతులను జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలానికి చెందిన అబ్దుల్ రఫీక్, కొడిమ్యాల మండలానికి చెందిన సయ్యద్ సలీం, మల్యాల మండలానికి చెందిన గజుల తిరుపతిగా గుర్తించారు. గాయపడిన వారిలో హైదరాబాద్ నగరానికి చెందిన మహమ్మద్ సయీద్ కూడా ఉన్నాడు. వీరందరూ షార్జా కేంద్రంగా పని చేస్తున్న అల్యూమినియం గ్లాస్, డోర్ ఫ్రేమ్ పరిశ్రమలో పనిచేస్తున్నారు. బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న భారత కాన్సులేట్ అధికారులు బాధితులను పరామర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహిళా సాధికారతకు మరో అడుగు

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంలో ఇద్దరు మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని ప్రస్తావించారు. మహిళలను స్ఫూర్తిగా తీసుకుని పరిపాలన చేస్తున్నామని వివరించారు. మహిళలను పరిపాలనలో భాగస్వామ్యం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. మహిళా సంఘాల్లో 67 లక్షల మంది ఆడబిడ్డలు ఉన్నారని తెలిపారు. ఆడబిడ్డలతో పెట్టుకుంటే అధికారంలో ఉంటారా? అని ప్రశ్నించారు. తమ అక్కలు పెట్టిన వాతలతోనే కొందరు ఫామ్‌హౌస్‌లో పండుకున్నారని విమర్శించారు. ఉచిత బస్సుతో స్కూళ్లలో ఆడపిల్లల డ్రాపౌట్స్ తగ్గాయని అన్నారు. ఉచిత బస్సు పథకం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. కడుపు నిండా విషం పెట్టుకుని ఉచిత బస్సు పథకం ఆపాలని కొంతమంది చూశారని ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టి రోడ్డుపైకి పంపారని సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహించారు. 27 వేల స్కూళ్ల నిర్వహణ బాధ్యత కూడా ఆడబిడ్డలకు అప్పగించామని తెలిపారు. మిడ్ డే మీల్ పథకం సరుకులు కూడా మహిళలే సరఫరా చేస్తున్నారని వెల్లడించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ అప్పగించడంతో లక్షలు సంపాదిస్తున్నారని చెప్పుకొచ్చారు. 8 వేల స్త్రీ శక్తి భవనాలు ఒకేసారి పూర్తిచేస్తామని అన్నారు. కార్పొరేట్ ఆఫీస్‌ల కంటే మిన్నగా స్త్రీ శక్తి భవనాలు ఉంటాయని వివరించారు. హైటెక్ సిటీ దగ్గర మహిళలకు రూ.1000 కోట్ల భూమి కేటాయించామని ప్రస్తావించారు. 106 స్టాల్స్‌తో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో మాల్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మారుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. దళారులు, దోపిడీదారులకు తమ ప్రభుత్వంలో చోటులేదని స్పష్టం చేశారు. 2034 వరకు ప్రజాప్రభుత్వం కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు అండగా ఉండే బాధ్యత తమదని తెలిపారు. ఎవరెన్నీ కుట్రలు చేసినా మహిళా సంఘాలను ఆదుకుంటు న్నామని చెప్పుకొచ్చారు. రూ.60 వేల కోట్ల రుణాలతో ఆర్థికంగా నిలబెడుతున్నామని తెలిపారు. ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని మంచి చీరలు ఇస్తున్నామని వివరించారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన చీరలను ఎవరైనా కట్టుకున్నారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డల సంక్షేమానికి అన్నివేళలా కృషిచేస్తామని తెలిపారు. పంట మార్పిడి విషయంలో మహిళలు చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మన సంస్కృతి, సంప్రదాయల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే మహిళలకు గుర్తింపు ఉంటుంది. మహిళలకు ఇవ్వాల్సిన రూ.4వేల కోట్ల సున్నా వడ్డీ నగదును గత ప్రభుత్వం చెల్లించ లేదు. మహిళలతో పెట్టుకున్న ఎవరైనా అధికారంలో ఉంటారా? మహిళలతో పెట్టు కున్నందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది. మహి ళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.10, 500 కోట్లు చెల్లించాం' అన్నారు. అందరికంటే ముందుంటామని మహిళలు నిరూపిస్తున్నారు. వ్యవసాయానికి ప్రాణవాయువు ఆడబిడ్డలు. ఆడబిడ్డ పుడితే.. మహాలక్ష్మి వచ్చిందని సంతోషపడే సంస్కృతి మనది. మన సంస్కృతి, సంప్రదాయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తిపు ఉంది. మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుంది. మహిళలను స్ఫూర్తిగా తీసుకొని మేం పరిపాలన చేస్తు న్నాం. అంబానీ, ఆదానీలకు పోటీగా పెట్రోల్ బంకు లు, సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర మహిళలు నిర్వహిస్తు న్నారు. త్వరలోనే మహిళా శక్తి భవనాలు నిర్మిస్తామని అన్నారు.

# నైరుతి ఆగమనంతో పలకరించిన తొలకరి

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రతకు రామ్‌నగర్‌లోని వీఎస్టీ రోడ్డులో భారీ వృక్షం నేలకొరిగింది. అలాగే, హైదర్‌గూడలోనూ ఓ భారీ వృక్షం నేలకొరగడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. పలుచోట్ల రహదారులపై వర్షం నీరు చేరింది. ముషీరాబాద్‌లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగింది. భాగ్యనగరంలో భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సిటీలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతోండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా లోతట్టు కాలనీలు, ప్రధాన రహదారులు, కూడళ్లలో నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, టోలీచౌకి, ఫిలింనగర్, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. పలు ప్రాంతాల్లో వాహనాలు నెమ్మదిగా సాగుతుండగా, కొన్ని చోట్ల ట్రాఫిక్ జాం అయింది. కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రజలు వర్షం కారణంగా ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అధికారులు మరికొన్ని గంటల పాటు నగరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు, నీటితో నిండిన ప్రాంతాల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భారీ వర్షాల ప్రభావంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణలో బుధవారం కూడా పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో నేడు అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40 నుంచి 50కి.మీ వేగంతో ఈదురుగాలులతో వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్ జిల్లాలకు మోస్తరు వర్ష సూచన ఉన్నట్లు తెలిపిన వాతావరణ శాఖ అధికారులు.. కామారెడ్డిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే, బుధవారం వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారన్నారు. పేదలకు చెందాల్సిన సొమ్మును బీఆర్ఎస్ దోచుకుందని ఆరోపించారు. మంగళవారం నాడు జిల్లాలోని చిల్పూర్ మండలం పల్లగుట్టలో పర్యటించిన భట్టి.. 33/11కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు పేదలకు సన్నబియ్యం ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఆపడం లేదని డిప్యూటీ సీఎం వెల్లడించారు. 76 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేంద్ర ప్రభుత్వం వడ్లను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ శక్తుల దయాదక్షిణ్యాల కోసం రైతులు ఎదురు చూసేలా కేంద్రం చేస్తోందని విమర్శించారు. ఏ రాష్ట్రంలోనూ వడ్ల కొనుగోళ్లు జరగడం లేదన్నారు. తాము మొక్కజొన్నలు కూడా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఉచిత విద్యుత్ ఇచ్చింది కానీ డిస్కమ్‌లకు డబ్బులు చెల్లించలేదన్నారు. కానీ ఇప్పుడు డిస్కమ్‌లకు డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా నేను, సీఎం ఇక్కడి ప్రజలకు హామీలు ఇచ్చాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం' అని భట్టి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును బీఆర్ఎస్ గాలికి వదిలేసిందని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు.. తడిసిన ధాన్యాన్ని కూడా కొంటున్నామన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఒకప్పుడు వలసల ప్రాంతమని.. కానీ ఇప్పుడు అభివృద్ధి జరుగుతోందన్నారు. రఘునాథపల్లిలో 230×ªV సబ్ స్టేషన్ ఏర్పాటును పరిశీలిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తడిచిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. 72 లక్షల టన్నుల ధాన్యం సేకరించి రూ.14వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదు? రాష్ట్రం సేకరించిన మొక్కజొన్నను కూడా కేంద్రం కొనుగోలు చేయాలి. 30 లక్షల పంపుసెట్ల విద్యుత్తు బిల్లులు రూ.14వేల కోట్లు డిస్కమ్‌లకు చెల్లిస్తున్నాం. 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు రూ.5వేల కోట్లు చెల్లిస్తున్నాం. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నాం. దేవాదుల ప్రాజెక్టును గత ప్రభుత్వం గాలికొదిలేసింది. దేవాదులకు నిధులు మంజూరుతో పనులు వేగంగా సాగుతున్నందున ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తాం.

# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రొక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్దాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు. 8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు.

భవిషత్తులో పాడి ప్రొక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ ప్రక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టం చేసిందన్నారు.

దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు.

రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు.

# దామచర్ల వద్ద ఘోర ప్రమాదం

**- రెండు టూ వీలర్లు ఢీకొని ముగ్గురు దుర్మరణం**

**నల్లగొండ,జూన్ 9 :**నల్లగొండ జిల్లా దామరచర్ల లారీ యార్డ్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతిచెందారు. మృతులను వాడపల్లికి చెందిన బత్తుల ధనుంజయరావు(43), ఉప్పుతల నరసింహారావు(38), దాచేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన డెక్క వెంకటేశ్(25)గా పోలీసులు గుర్తించారు. స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేసేందుకు ధనుంజయరావు, నరసింహారావు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. వారిద్దరూ దామరచర్ల లారీ యార్డ్ వద్దకు రాగానే.. బైక్‌పై వేగంగా వచ్చిన వెంకటేశ్(25) అనే యువకుడు వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ధనుంజయరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన నరసింహారావు, వెంకటేశ్‌ని హుటాహుటిన మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. కాగా, వెంకటేశ్ చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మరోవైపు మెరుగైన చికిత్స కోసం నరసింహారావును నల్లగొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయాడు. ఒకే ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడంతో దామరచర్ల మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ తీగలు తెగిపడటంతో గేదె మృతి

- ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి వేడుకోలు
- గేదె మృతి - బాధితుడికి తీవ్ర నష్టం



ములుగు జిల్లా ప్రతినిధి జూన్09 (పీపుల్స్ న్యూస్)





ములుగు జిల్లా: ప్రకృతి వైపరీత్యం ఒక రైతు కుటుంబానికి తీరని నష్టాన్ని మిగిల్చింది. నిన్న రాత్రి వీచిన భారీ ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడటంతో జరిగిన ప్రమాదంలో ఒక గేదె మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం, అలుగోజు దామోదర్ ఇంటి వెనుక ఉన్న బావి సమీపంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉన్నాయి. రాత్రి సమయంలో జరిగిన ఈ ఘటనను ఎవరూ గమనించలేదు. తెల్లవారుజామున పెద్దపల్లి జంపయ్యకు చెందిన గేదె పొలంలో మేత కోసం అటువైపు వెళ్లగా, ప్రమాదవశాత్తు కింద పడి ఉన్న విద్యుత్ తీగలు గేదెకు తగిలాయి. దీనితో గేదె అక్కడికక్కడే విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 60,000 ఉంటుందని బాధితుడు జంపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పశువుపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తనను, ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన వేడుకుంటున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధితుడికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.


## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురికి జైలు శిక్ష, మిగిలిన వారికి జరిమానా.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 9 (పీపుల్స్ న్యూస్):**
గత మూడు వారాలుగా సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 30 మంది నిందితులను ×శ అదనపు జూనియర్ సివిల్ జడ్జి , జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. ఈ కేసులపై విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులకు ఒక నిందితుడికి15 రోజుల జైలు శిక్ష, నలుగురు నిందితులకు: చెరి 7 రోజుల చొప్పున జైలు శిక్ష, ఒక నిందితుడికి: 4 రోజుల జైలు శిక్ష, మరొక నిందితుడికి: 2 రోజుల జైలు శిక్షలు ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. మిగిలిన నిందితులకు చట్టప్రకారం భారీ జరిమానాలు విధించడంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాల్సిందిగా న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నగరవ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు అహర్నిశలు (24/7) డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడే వారిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నగర రవాణా వ్యవస్థలో ప్రతి ఒక్కరి ప్రాణం ఎంతో విలువైందన్నారు. వాహనదారులు ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలను నిరంతరం ఖచ్చితంగా పాటించాలని సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. మీ బాధ్యతాయుతమైన ప్రయాణం మీ ప్రాణాలకే కాకుండా, తోటి రహదారి వినియోగదారుల ప్రాణాలకు కూడా రక్షణగా నిలుస్తుందని స్పష్టం చేశారు.

# ప్రశాంతి నగర్ ప్రధాన రహదారిపై జీబ్రా క్రాసింగ్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి

**-- సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ**




**బాలానగర్ జూన్ 10 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రశాంతి నగర్ ప్రధాన రహదారిపై ప్రజల భద్రత దృష్ట్యా జీబ్రా క్రాసింగ్ సిగ్నల్ తోపాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కూకట్ పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. ఈ మేరకు ఆయన మూసాపేట్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో కూడా ఇదే సమస్యపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ వై జంక్షన్ నుంచి బాలానగర్ వైపు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ప్రశాంతి నగర్ ప్రాంతం అత్యంత రద్దీగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో పారిశ్రామిక సంస్థలు అధిక సంఖ్యలో ఉండటంతో ప్రతిరోజూ వేలాది మంది కార్మికులు, ఉద్యోగులు రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడు తోందన్నారు. ప్రధాన రహదారిపై సరైన పాదచారి భద్రతా ఏర్పాట్లు లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ నగర్, శ్రీశ్రీ నగర్, ఇంద్రానగర్ తదితర కాలనీలకు చెందిన ప్రజలు కూడా ఈ రహదారిని నిత్యం వినియోగిస్తున్నారని తెలిపారు. రహదారిపై వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో రోడ్డు దాటడం ప్రమాదకరంగా మారిందని, చిన్నారులు, మహిళలు, వృద్ధులు మరింత ఇబ్బందులు పడుతు న్నారని వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ప్రమాదాల ముప్పు కూడా అధికమవు తోందని, ఎప్పుడైనా ప్రాణనష్టం సంభవించే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రశాంతి నగర్ ప్రధాన రహదారిపై జీబ్రా క్రాసింగ్ సిగ్నల్‌ను ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ న్యాయమైన డిమాండ్‌ను వెంటనే పరిష్కరించి, పాదచారులకు సురక్షిత రవాణా సౌకర్యాలు కల్పించాలని జీహెచ్ఎంసీ అధికారులను జి. కృష్ణ కోరారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గోషామహల్‌లో ఇంటి దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

**ముగ్గురు నిందితుల అరెస్ట్, దొంగిలించబడిన సొత్తు స్వాధీనం**




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 9 (పీపుల్స్ న్యూస్) :**
ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడిన కేసును గోషామహల్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం...... జ్ఞాన్ బాగ్ కాలనీ, గోషామహల్‌కు చెందిన పానీపూరి వ్యాపారి అరవింద్ (38) నివాసంలో గత నెల 27, 28 మధ్య రాత్రి సమయంలో కుటుంబ సభ్యులందరూ నిద్రిస్తున్న వేళ గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు ప్రకారం.. రెండు మొబైల్ ఫోన్లు, రూ. 5,000/- నగదు , ఒక వంటగ్యాస్ సిలిండర్ (మొత్తం విలువ సుమారు రూ. 20,000/-) చోరీకి గురయ్యాయి. ఈ ఘటనపై గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా కేసు ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ఘటనా స్థలంలోని సిసిటివి ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అందిన నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం జుమ్మెరాత్ బజార్, దేవీనగర్ కు చెందిన ఎ. ప్రవీణ్ కుమార్ (21) , జుంగూర్ బస్తీ, లోయర్ ధూల్‌పేట్ కు చెందిన కె. సాయి శ్యామ్ సింగ్ (36) , జుమ్మెరాత్ బజార్ గ్రౌండ్స్ కు చెందిన డి. వినీత్ కుమార్ అలియాస్ విన్ను (42) లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ప్రవీణ్ కుమార్ ఒంటరిగా దొంగతనానికి పాల్పడి, ఆ సొత్తును కె. సాయి శ్యామ్ సింగ్, డి. వినీత్ కుమార్ అలియాస్ విన్ను లకు విక్రయించినట్లు దర్యాప్తులో తేలింది. నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు పంచనామా సమక్షంలో ఒక వీవో వై19 , మొబైల్ ఫోన్ ,ఒక రియల్‌మీ, మొబైల్ ఫోన్,ఒక ఖాళీ హెచ్‌పి గ్యాస్ సిలిండర్,రూ. 200/- నగదు ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు ప్రవీణ్ కుమార్, డి. వినీత్ కుమార్ అలియాస్ విన్ను లు గతంలో కూడా పలు నేరాల్లో భాగస్వామ్యమున్న అలవాటుపడిన నేరస్థులుగా గుర్తించబడ్డారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి, జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

# పెర్మిషన్ లేని పాఠశాలను ప్రశ్నిస్తే అరెస్టా..?

**-- ఫిరోజ్‌గూడలో పాఠశాల యాజమాన్యంపై నిరసన తెలిపిన విద్యార్థి, యువజన సంఘాల నాయకుల అదుపులోకి తీసుకోవడంపై ఆగ్రహం**






**బాలానగర్ జూన్ 10 ( పీపుల్స్ న్యూస్)**
బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో ఉన్న సదాశివ పాఠశాల అవసరమైన ప్రభుత్వ అనుమతులు లేకుండానే నిర్వహించబడుతూ, విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దుస్తులు, పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రి పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తోందని ఆరోపిస్తూ తెలంగాణ ప్రగతిశీల యువజన సమాఖ్య ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించగా, వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని బాలానగర్ పోలీసు కేంద్రానికి తరలించడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్త మవుతు న్నాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన నాయకులపై చర్యలు తీసుకోవడం అన్యాయమని పలువురు పేర్కొంటున్నారు.

**-- "దోపిడీ చేస్తున్న యాజమాన్యంపై చర్యలు లేవు... ప్రశ్నించిన వారిపైనే చర్యలా?"**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలను నిర్వహిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా, ఆ విషయాన్ని ప్రశ్నించిన తమపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. పాఠశాల గేటు వద్ద "సంఘాల ప్రవేశం నిషేధం" అనే బోర్డు ఏర్పాటు చేసి ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల ప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ఆరోపించారు. విద్య హక్కు చట్టం ఉల్లంఘన ఆరోపణలువిద్య హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాల నిర్వహించడం చట్టవిరుద్ధమని నాయకులు పేర్కొన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.

**-- ప్రధాన డిమాండ్లు....**

**-- అదుపులోకి తీసుకున్న నాయకులను వెంటనే విడుదల చేయాలి**

ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడిన నాయకులను ఎటువంటి షరతులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పాఠశాల యాజమాన్యంపై విచారణ జరపాలిఅనుమతులు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.


**-- తల్లిదండ్రులపై ఆర్థిక భారం అంశాన్ని పరిశీలించాలి**

పుస్తకాలు, దుస్తులు, ఇతర సామగ్రి పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై విచారణ జరిపి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

"అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు"

పేద, మధ్యతరగతి విద్యార్థుల హక్కుల కోసం తమ ఉద్యమం కొనసాగుతుందని, అరెస్టులు, బెదిరింపులు, కేసులతో తమ గొంతును నొక్కలేరని నాయకులు హెచ్చరించారు. విద్యను వ్యాపారంగా మార్చి ప్రజలను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు."దోపిడీ చేసే పాఠశాల క్షేమం... ప్రశ్నించే "ప్రశ్నించడం నేరమా..? ప్రజల హక్కుల కోసం పోరాడితే శిక్షేనా..?" అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

# సిటీలో వర్షాల ఎఫెక్ట్.. కరెంట్ షాక్‌తో ఇద్దరు యువకుల మృతి




**హైదరాబాద్** చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసిందని తెలిసిందే. నగరంలోని చాంద్రాయణ, పాతబస్తీ, రాయ్‌దుర్గ్, ఖైరతాబాద్, కూకట్ పల్లి, లింగంపల్లి, మియాపూర్, ముషీరాబాద్, లక్డీకాపూర్, సరూర్ నగర్, కోఠి, అబిడ్స్, బషీర్ బాగ్, హిమాయత్ నగర్, ట్యాంక్ బండ్, నారాయణగూడతోపాటు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. సిటీలో కురిసిన భారీ వర్షానికి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పాతబస్తీలో కరెంట్ షాక్‌తో ఇద్దరు యువకులు మృతి చెందారు. బలమైన ఈదురుగాలులకు కరెంట్ తీగలు రోడ్డుపై పడ్డాయి. ఆటోలో నుంచి దిగిన ఇద్దరు యువకులు కరెంట్ వైర్లను చూసుకోకపోవడంతో షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతులను చాంద్రాయణ గుట్టకు చెందిన జాఫర్ , అబూగా గుర్తించారు.

## రౌడీషీటర్ మీర్జా సల్మాన్ అలీ బేగ్ నుండి లక్ష రూపాయల బాండ్ జరిమానా వసూలు

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 9 (పీపుల్స్ న్యూస్) :** చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సమాజంలో శాంతియుత వాతావరణానికి భంగం కలిగించకుండా, సత్ప్రవర్తనతో ఉంటానని చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన రౌడీషీటర్ మీర్జా సల్మాన్ అలీ బేగ్ హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్, చార్మినార్ జోన్ డిసిపి కిరణ్ ఖరేల ఆదేశాల మేరకు, మలక్‌పేట్ డివిజన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో గతంలో చట్టపరమైన నిబంధనల ప్రకారం 'బౌండ్ ఓవర్' బాండ్ సమర్పించారు. సదరు రౌడీషీటర్ బౌండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించడంతో, అతని బాండ్ మొత్తాన్ని జప్తు చేసేందుకు సంబంధిత సక్షమ అధికారి సమక్షంలో చట్టపరమైన ప్రక్రియను ప్రారంభించారు. పూర్తి విచారణ , చట్టపరమైన ప్రక్రియ అనంతరం, బాండ్ మొత్తాన్ని జరిమానాగా చెల్లించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆదేశాల మేరకు మంగళవారం రౌడీషీటర్ మీర్జా సల్మాన్ అలీ బేగ్ రూ. 1,00,000 లు జరిమానా మొత్తాన్ని చలాన్ రూపంలో ప్రభుత్వ ఖజానాలో జమ చేశారు. చట్టాన్ని అతిక్రమించే అలవాటు గల నేరస్థులు, రౌడీషీటర్లు తమపై విధించిన నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చాదర్‌ఘాట్ పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ , నగరంలో ప్రశాంత వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి ముందస్తు నివారణ చర్యలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.



## హైదరాబాద్‌లోని పలుప్రాంతాల్లో భారీ వర్షం - కరెంట్ తీగలు తెగిపడి ఇద్దరు యువకులు మృతి



**హైదరాబాద్:** నగరంలోని చాలా చోట్లు ఈదురుగాలులతో వానపడింది. దీంతో అనేక ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఫలితంగా విద్యుత్? సరఫరాకు అంతరాయం కలిగింది. భారీ వర్షానికి ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. సమస్యను పరిష్కరించేందుకు హైడ్రా బృందాలు రంగంలోకి దిగాయి. భారీ వర్షం, ఈదురుగాలులకు పాతబస్తీ బండ్లగూడలో కరెంట్ తీగలు తెగిపడ్డాయి. ఈ ఘటనలో జాఫర్(25), అబూ(16) అనే ఇద్దరు యువకులు మృతి చెందారు. ఛత్తా బజార్‌లో రోడ్డుపై కమాన్ కూలింది. ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ప్రాణ, ఆస్తినష్టం తప్పింది. ఈ ప్రాంతాల్లో భారీ వర్షాలు : నగరంలోని కేపీహెచ్‌బీ, బాచుపల్లి, ప్రగతినగర్, మియాపూర్, చందానగర్, ముషీరాబాద్, చంపాపేట్, కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్, సైదాబాద్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, బషీర్‌బాగ్‌లో, నారాయణగూడ, హైదర్‌గూడ, లక్డీకపూల్, ట్యాంక్‌బండ్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, రాజేంద్రనగర్, హైదర్‌గూడ, లంగర్‌హౌస్, కార్వాన్, మెహదీపట్నం, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లిలో వాన పడింది. బాగ్‌లింగంపల్లి, గాంధీనగర్, బోలక్‌పూర్, కవాడిగూడ, రామ్‌నగర్ ప్రాంతాల్లో వర్షం కురిసింది.
ఈదురుగాలలకు నేలకొరిగిన చెట్లు : సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, గచ్చిబౌలి, లింగంపల్లి, హైటెక్‌సిటీలో భారీ వర్షం కురిసింది. బొల్లారం, ప్యాట్నీ, ప్యారడైజ్, మారేడుపల్లి, చిలకలగూడ, జేబీఎస్, బేగంపేట్ ప్రాంతాలలో భారీ వర్షం పడింది. ఈ భారీ వర్షాల కారణంగా హైదర్‌గూడలో ఓ భారీ వృక్షం నెలకొరిగి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. రామ్‌నగర్ వీఎస్టీ రోడ్డులో మరో చెట్టు నేలకొరిగింది. ముషీరాబాద్‌లో ఈదురుగాలులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ట్రాఫికకు అంతరాయం : భారీ వర్షం కారణంగా అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్? జామ్? అయింది. లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. భారీ వర్షం నేపథ్యంలో మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, మియాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం రహదారులపై వరద నీరు నిలిచిపోయింది. వరద నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రోడ్లపై వరద ప్రవాహం : మాదాపూర్ పర్వత్‌నగర్ చౌరస్తా వద్ద వరద వర్షపు నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇదే తరహాలో గచ్చిబౌలి, మాదాపూర్‌లో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. నాంపల్లి పరిసర ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించింది. దీంతో ఆప్రాంతంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మియాపూర్ జేపీనగర్‌లో రోడ్డుపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. హిమాయత్‌నగర్‌లోని ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో వృక్షం నేలకొరిగింది. బాగ్‌లింగంపల్లి సాయిబాబా ఆలయం వద్ద చెట్టు విరిగిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. రాజేంద్రనగర్‌లోని పాత కర్నూలు రహదారిపై వరద నీరు నిలిచింది. అత్యధికంగా 8.7 సెం.మీ. వర్షపాతం : హైదరాబాద్?లోని బన్సీలాల్‌పేటలో అత్యధికంగా 8.7 సెం.మీ, విఠల్‌వాడిలో 7.8 సెం.మీ, హిమాయత్‌నగర్‌లో 7.8 సెంటీమీటర్లు, విద్యానగర్‌లో 7.3 సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద 7.8 సెం.మీ, బహుదూర్‌పురలో 5.7 సెం.మీ, మారేడపల్లి 5.7 సెం.మీ, నాంపల్లిలో 5.5 సెం.మీ, ఆసిఫ్‌నగర్‌లో 5.5 సెం.మీ వర్షపాతం రికార్డు అయింది. శేరిలింగంపల్లిలో 5.3, కూకట్‌పల్లిలో 5.2 సెం.మీ, అంబర్‌పేటలో 4.7 సెం.మీ. వర్షపాతం నమోదయింది.
హైడ్రా కమిషనర్ ంగనాథ్ పర్యటన : హైదరాబాద్ వరద ప్రభావిత ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. ట్యాంక్‌బండ్‌పై వరద నీటి మళ్లింపు, కూలిన చెట్ల తొలగింపును పర్యవేక్షించారు. భారీ గాలులకు హైదరాబాద్‌లో 76 ప్రాంతంది. హిమాయత్‌నగర్‌లోని ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో వృక్షం నేలకొరిగింది. బాగ్‌లింగంపల్లి సాయిబాబా ఆలయం వద్ద చెట్టు విరిగిపోవడంతో రాకపోకలకు అంహైడ్రా కమిషనర్ ంగనాథ్ పర్యటన : హైదరాబాద్ వరద ప్రభావిత ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ తరాయం కలిగింది. రాజేంద్రనగర్‌లోని పాత కర్నూలు రహదారిపై వరద నీరు నిలిచింది. అత్యధికంగా 8.7 సెం.మీ. వర్షపాతం : హైదరాబాద్?లోని బన్సీలాల్‌పేటలో అత్యధికంగా 8.7 సెం.మీ, విఠల్‌వాడిలో 7.8 సెం.మీ, హిమాయత్‌నగర్‌లో 7.8 సెంటీమీటర్లు, విద్యానగర్‌లో 7.3 సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద 7.8 సెం.మీ, బహుదూర్‌పురలో 5.7 సెం.మీ, మారేడపల్లి 5.7 సెం.మీ, నాంపల్లిలో 5.5 సెం.మీ, ఆసిఫ్‌నగర్‌లో 5.5 సెం.మీ వర్షపాతం—ాల్లో చెట్లు నేలకూలాయి. కొండాపూర్, గచ్చిబౌలి, షేక్‌పేట, మాదాపూర్‌లో చెట్లు నేలకొరిగాయి. హైడ్రా డీఆర్‌ఎఫ్ బృందాలు రహ దారులపై నిలిచిన నీటిని నాలాల్లోకి మళ్లిస్తున్నాయి. వీటికోసం ప్రత్యేకంగా భారీ మోటార్లను వినియోగిస్తున్నాయి. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు హైడ్రా సిబ్బంది కృషి చేస్తోంది.

# పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం.

- ◆రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ◆రైతులకు అందుబాటులో బ్యాంకింగ్ సేవలు దేశంలోనే 20 వేల కోట్ల రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం
- ◆ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలి
- ◆చెరువుమాదారం డిసిసిబి బ్యాంక్ బ్రాంచ్ ను ప్రారంభించిన మంత్రులు తుమ్మల, పొంగులేట





**ఖమ్మం/నేలకొండపల్లి/జూన్ 09/(పీపుల్స్ న్యూస్ )** పాలేరు ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసి రాష్ట్రంలోనే అత్యంత అభివృద్ధి చెందిన వ్యవసాయ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) శాఖను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి మంత్రి తుమ్మల ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో డీసీసీబీ బ్యాంకు శాఖ ఉండాలనే ఉద్దేశ్యంతో చెరువు మాదారం గ్రామంలో నూతన సహకార బ్యాంకు శాఖను ప్రారంభించామని తెలిపారు. సహకార బ్యాంకులు రైతులకు మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలందరికీ మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో సాగునీటి వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, ఇక్కడ అన్ని విధాలుగా కష్టపడే రైతులు నివసిస్తున్నారని అన్నారు. పాలేరుకు ఉన్న నీటి సౌకర్యం తెలంగాణ రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి లేదని తెలిపారు.
నిజాం హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్, కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో నిర్మితమైన నాగార్జునసాగర్, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తవుతున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు పాలేరు ప్రాంతాన్ని మరింత సస్యశ్యామలం చేస్తాయని పేర్కొన్నారు. కొండలను దాటుకుంటూ సొరంగాల ద్వారా గోదావరి జలాలు పాలేరు వైపు అడుగులు వేస్తున్నాయని తెలిపారు. కాలువలు, టన్నెల్ నిర్మాణాలపై గత పాలకులు నిర్ణయాలు తీసుకోకుండా పనులను పెండింగ్‌లో ఉంచారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ డిమాండ్ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుకు అదనంగా 4,800 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు రావాలంటే జూలూరుపాడు టన్నెల్ పూర్తి కావాలని, ఆ పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. సత్తుపల్లి ట్రంక్ యాతాలకుంట టన్నెల్ పనులు ఇటీవల పూర్తయ్యాయని, జూలూరుపాడు టన్నెల్‌ను కూడా ఏడాది వ్యవధిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు లక్ష కోట్ల రూపాయలు జమ చేశామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఒకే సంవత్సరం లో 20 వేల కోట్ల రుణమాఫీ జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మాత్రమే అది సాధ్యమైందన్నారు.
ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ రూ.20 వేల కోట్ల రుణమాఫీ, దేశంలో అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తెలిపారు. మొక్కజొన్న, జొన్నల వంటి పంటలను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా కొంతమంది రైతులు తెలంగాణకు వచ్చి తమ పంటలను విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. డీజిల్, యూరియా సరఫరాలో జాతీయ స్థాయిలో సమస్యలు ఎదురైనప్పటికీ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని తెలిపారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేశామని పేర్కొన్నారు. రైతు సమస్యలను ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని చూస్తున్నాయని విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సమయం వచ్చినప్పుడు ఆశీర్వదించాలని కోరారు. ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశముందని, వర్షపాతం తగ్గే అవకాశాలపై వాతావరణ శాఖ హెచ్చరిస్తోం దన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగు ణంగా రైతులు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. వర్షపా తం పరిస్థితులను బట్టి ఏ పంటలు సాగు చేయాలో వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇస్తారని, వారికి రైతులు సహకరిం చాలని కోరారు. ప్రతి గ్రామం, మండలానికి సంబంధించిన వాతా వరణ సమా చారాన్ని మొబైల్ యాప్ ద్వారా రైతులకు అందించే వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. యూరియా, పచ్చిరొట్ట విత్త నాలు రైతులకు అవసరమైన మేరకు సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. భూసార పరీక్షలు చేయించుకుని అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు వినియోగించాలని, అధిక ఎరువుల వినియోగం భూసారాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్‌తో పాటు అధిక ఆదాయం వచ్చే ఇతర పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజుల్లో పాలేరు ప్రాంతంలో ఎకరం భూమి రూ.50 వేలకే లభించేదని, ప్రస్తుతం రూ.50 లక్షలకు తక్కువ ధర ఎక్కడా లేదని తెలిపారు. ఒకప్పుడు పేదరికానికి ప్రతీకగా ఉన్న పాలేరు నేడు సంపన్న నియోజక వర్గంగా మారిందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవ ర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో పూర్తి చేసుకుంటామని తెలిపారు. రైతుల భద్రత, రహదారుల పరిరక్షణ దృష్ట్యా కేజీ వీల్స్ ట్రాక్టర్లను రోడ్లపై నడపరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ ను ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి గతంలో సహకార బ్యాంకులు కేవలం రైతులకు మాత్రమే పరిమితమనే అభిప్రాయం ప్రజల్లో ఉండేదని అన్నారు. ప్రస్తుతం ప్రతి ప్రధాన మండల కేంద్రంలో కొత్త శాఖలను ఏర్పాటు చేస్తూ సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. కమర్షియల్ బ్యాంకులు, ప్రైవేట్ బ్యాంకులతో పోటీగా సహకార బ్యాంకులు కూడా ఆధునిక సేవలు అందిస్తున్నాయని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం నుంచే సహకార రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఈ మార్పు సాధ్యమైందని అన్నారు. పాలేరు నియోజక వర్గ పరిధిలో రెండో డీసీసీబీ శాఖ ప్రారంభించడం సంతోషకరమని, దీనికి సహకరించిన మంసూచనలు ఇస్తారని, వారికి రైతులు సహకరిం చాలని కోరారు. త్రి తుమ్మల నాగేశ్వర రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూలి ఖమ్మం డీసీసీబీ 54వ శాఖను ప్రారంభించడం సంతోషకర మన్నారు. గ్రామీణ ప్రజలు, రైతులకు ఈ బ్యాంకు సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. శాఖ విస్తరణకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి సిఈఓ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, డిసిఓ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఐఐఐటీ జంక్షన్ -- డీఎల్‌ఎఫ్ కారిడార్ రహదారి అభివృద్ధి పనులను పరిశీలించిన సైబరాబాద్ సీపీ.







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 9 (పీపుల్స్ న్యూస్) :** గచ్చిబౌలి పరిధిలోని ఐఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న రహదారి అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను మంగళవారం శేర్లింగంపల్లి ఏడీసీపీ హనుమంతరావు, సిఎంసి అధికారులతో కలిసి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ నుండి డీఎల్‌ఎఫ్ జంక్షన్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ , రహదారి విస్తరణ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. అనంతరం నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు చేపట్టాల్సిన చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ అధికారులు తో మాట్లాడుతూ గచ్చిబౌలి పరిధిలోని ఐఐఐటీ జంక్షన్ వద్ద కొనసాగుతున్న రహదారి అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల దృష్ట్యా రాబోయే మూడు నెలల పాటు ప్రత్యేక ట్రాఫిక్ అడ్వైజరీ అమలు చేసి, అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని కోరారు. రహదారి అభివృద్ధి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం గచ్చిబౌలి--డీఎల్‌ఎఫ్ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గడంతో పాటు ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ సురేష్, సిఎంసి అధికారులు , ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సగం తిన్న యాపిల్స్‌ను జనాల్లోకి విసిరిన డీకే శివకుమార్ కర్ణాటక సీఎంపై తీవ్ర విమర్శలు

**కర్ణాటక :** కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సగం తిన్న యాపిల్ పండ్లను జనాల్లోకి విసరడం విమర్శలకు తావిస్తోంది. సీఎం అయిన తర్వాత తన సొంత నియోజకవర్గం కనకపురలో డీకేశి వకుమార్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అభిమానులు ఆయనకు క్రేన్ సాయంతో భారీ యాపిల్ పండ్ల దండను బహూకరించారు. ఆయన ఆ దండ నుంచి యాపిల్స్ తీసి సగం తిని, మిగిలిన పండును అక్కడ ఉన్న జనాల మధ్య విసిరారు. అభిమానులు ఆ యాపిల్స్ కోసం ఎగబడ్డారు. వీడియో కాస్తా వైరల్ కావడంతో విమర్శల పర్వం మొదలైంది. ఇది అహంకారానికి పరాకాష్ట అని, ప్రజలను అవమానించడమేనని నెటిజన్లు మండిపడ్డారు. ఐతే అభిమానులు మాత్రం తమ అభిమాన నాయకుడు పండు కొరికి ఇస్తే తప్పేంటి అని ప్రశ్నిస్తున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాక తొలిసారి తన నియోజకవర్గానికి బయలుదేరిన డీకే శివకుమార్, ఆదివారం మెట్రో రైలులో ప్రయాణించారు. విధాన సౌధ స్టేషన్ నుంచి కనకపుర స్టేషన్ వరకు మెట్రోలో వచ్చిన డీకే, అనంతరం అక్కడి నుంచి రోడ్డుమార్గంలో వెళ్లారు. మెట్రోలో ఆయన ప్రయాణికులతో సరదాగా ముచ్చటించారు. సామాన్యులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తొద్దనే ఉద్దేశంతో తాను



మెట్రో రైలులో ప్రయాణిం చినట్టు డీకే శివకుమార్ చెప్పారు. ఇదిలా ఉండగా, కర్ణాటక నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డీకే శివకుమార్‌కు సొంత నేతల నుంచే తలనొప్పులు ఎదురవుతూనే ఉన్నాయి. రామలింగారెడ్డి తిరుగుబాటు పరిష్కారమైందని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించిన కొద్ది రోజులకే, ప్రభుత్వంలో నెలకొన్న అసంతృప్తి వెలుగులోకి వచ్చింది. శాఖల కేటాయింపులపై అసంతృప్తితో ఉన్న ఇద్దరు మంత్రులు కాంగ్రెస్ నాయకత్వంతో చర్చల కోసం ఢిల్లీకి పయనమయ్యారు. ఇందులో బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి కృష్ణ బైరే గౌడ కూడా ఉన్నారు. ఆయనకు శాఖ కేటాయించినప్పటికీ, ఇంకా తన శాఖ బాధ్యతలను అధికారికంగా చేపట్టలేదు. అయితే, ఆ శాఖలోని బెంగళూరు అభివృద్ధి అథారిటీ (డీఏ), బెంగళూరు మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి అథారిటీ (బీఎంఆర్‌డీఏ) వంటి కీలక విభాగాలను మాత్రం సీఎం శివకుమార్ తన వద్దే ఉంచుకున్నారు. దీనిపై అసంతృప్తిగా ఉన్న కృష్ణ బేరె సీఎం డీకే శివకుమార్‌ను కూడా కలిశారు. ఈ సమస్యపై పూర్తి పరిష్కారం వచ్చిన తర్వాతే బాధ్యతలు తీసుకుంటానని కృష్ణ బేరె చెప్పారు. స్పష్టంచేశారు. ఆ రెండింటినీ బెంగళూరు అభివృద్ధి పోర్ట్‌ఫోలియో పరిధిలోకి తీసుకురావాలని కృష్ణ బైరే గౌడ పార్టీ నాయకత్వంపై ఒత్తిడి తెస్తున్నారని సమాచారం. బెంగళూరు, దాని పరిసర ప్రాంతాల్లో ప్రణాళిక, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే ఈ రెండు ఏజెన్సీలపై నియంత్రణ లేకుండా శాఖకు పరిమిత అధికారాలు మాత్రమే ఉంటాయని మంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. శాఖ విషయంలో అసంతృప్తితో ఉన్నవారితో పాటు మంత్రివర్గంలో చోటు కోసం అభ్యర్థించేందుకు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టారు. డీకేకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ కూడా ఢిల్లీకి చేరుకున్నారు. అంతకుముందు సీనియర్ మంత్రి రామలింగారెడ్డి రాజీనామా వ్యవహారం తీవ్ర కలకలం సృష్టించింది. ఆయన నీటిపారుదల శాఖ మంత్రి బాధ్యతల నుంచి వైదొలిగారు. నగరాభివృద్ధి శాఖ ఇవ్వాలని విన్నవించినా, తనకు అవగాహన లేని నీటిపారుదల శాఖ ఇచ్చారని అసంతృప్తి వ్యక్తంచేశారు. దీంతో జయనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మంత్రితో అర్ధరాత్రి సుదీర్ఘంగా చర్చలు జరిపారు డీకే శివకుమార్. అనంతరం ఈ సమస్య పరిష్కారమైనట్లు కర్ణాటక సీఎం డీకే శివకుమార్ తెలిపారు. ఆయన తనకు మంచి స్నేహితుడని అన్ని సమస్యలు పరిష్కారమైనట్లు చెప్పారు. రామలింగారెడ్డి రాజీనామా అంశంపై కథలు అల్లవద్దని కర్ణాటక సీఎం సూచించారు. మరో మంత్రి కూడా కేటాయింపుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రిత్వశాఖల అప్పగింత సమయంలో సీనియార్టీని పరిగణనలోకి తీసుకోలేదని మంత్రి కేహెచ్ మునియప్ప బహిరంగంగానే తన అసంతృప్తి వ్యక్తం చేశారు. తాజా కేబినెట్ విస్తరణలో మునియప్పకు ఆహార, ప్రజా పంపిణీ శాఖను కేటాయించారు. కానీ, ఆయన మాత్రం సామాజిక సంక్షేమం లేదా వ్యవసాయ శాఖ కోరుకున్నారు.

# సంతకాల ఫోర్జరీ కేసు.. మమతా బెనర్జీ కార్యాలయానికి సీఐడీ టీమ్

**కోల్‌కతా:** ఎమ్మెల్యేల సంతకాల ఫోర్జరీకి సంబంధించిన కేసులో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు మరిన్ని చిక్కులు తప్పేలా లేవు. ఈ కేసు విచారణలో భాగంగా ఖాళీఘాట్‌లోని టీఎంసీ కార్యాలయానికి సీఐడీ బృందం మంగళవారంనాడు వెళ్లింది. అయితే సీఐడీ టీమ్‌ను కార్యాలయం ఆవరణలోకి అనుమతించలేదని తెలుస్తోంది. టీఎంసీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ నివాసానికి ఆనుకుని ఈ కార్యాలయం ఉంది. తొలుత ఖాళీఘాట్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని వెంట తీసుకుని సీఐడీ బృందం టీఎంసీ కార్యాలయానికి వెళ్లింది. కార్యాలయం వద్ద వేచిచూస్తుండగా వారిని కలిసేందుకు టీఎంసీ మాజీ ఎంపీ, పార్టీ కోశాధికారి సుభాశిష్ చక్రవర్తి బయటకు వచ్చారు. మమతా బెనర్జీ , టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీలు ఇండియా కూటమి సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్నారని సీఐడీ బృందానికి చక్రవర్తి తెలియజేశారు. వారు లేకుండా లోపలకు అనుమతించలేమని చెప్పారు. అయితే విచారణలో భాగంగానే తాము వచ్చామనీ, సంబంధితులు ఎవరూ ఉండాల్సిన పని లేదని సీఐడీ అధికారుల తెలిపారు. అభిషేక్‌కు ఇచ్చిన నోటీసును చూపిస్తూ, సెర్చ్ ఆపరేషన్‌కు సహకరించాలని కోరారు. సహకరిస్తున్న సీఐడీ టీమ్ గత మే 30న



తొలిసారి అభిషేక్ ఖాళీఘాట్ నివాసానికి వెళ్లింది. జూన్ 1న విచారణకు హాజరు కావాలని కోరింది. అయితే తనకు 14 రోజులు గడువు ఇవ్వాలని అభిషేక్ కోరారు. ఆయన చేసిన విజ్ఞప్తిని సీఐడీ తోసిపుచ్చింది. వారం రోజుల్లోగా తమ ముందు హాజరుకావాలని తాజా నోటీసు ఇచ్చింది. అయితే సోమవారంతో ఆ గడువు ముగిసినప్పటికీ సీఐడీ విచారణకు అభిషేక్ హాజరుకాలేదు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా శోవన్‌దేబ్ ఛటోపాధ్యాయ, ప్రతిపక్ష ఉపనాయకులుగా అసిమా పాత్రా, నైనా బంద్యోపాధ్యాయ, చీఫ్ విప్‌గా ఫిర్హాద్ హకీంల నియామకానికి సంబంధించి అసెంబ్లీకి సమర్పించిన పత్రాలపై పలువురు టీఎంసీ ఎమ్మెల్యేల సంతకాలను ఫోర్జరీ చేశారన్న ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది.

# పార్లమెంటులో స్పెషల్ మెజారిటీ కోసం ఎన్‌డీయే ప్రయత్నాలు!


**ఢిల్లీ,** పార్లమెంటులో కూడా టీఎంసీ ఎంపీలు తిరుగుబాటు బావుటా ఎగరవేయవచ్చన్న వార్తల నడుమ మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గ పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. త్వరలో లోక్‌సభలో కూడా ఎన్‌డీఏ మూడింట రెండు వంతుల స్పెషల్ మెజారిటీ సాధించే అవకాశం ఉందని జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇటీవల అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లు వీగిపోయిన విషయం తెలిసిందే. ఏప్రిల్‌లో ఈ బిల్లుపై లోక్‌సభలో జరిగిన ఓటింగ్‌లో మొత్తం 528 మంది ఎంపీలు పాల్గొన్నారు. దీంతో, స్పెషల్ మెజారిటీ మార్కు 352గా మారింది. ఇందులో 298 మంది ఎంపీలు బిల్లుకు అనుకూలంగా ఓటు వేయగా 230 మంది ఎంపీలు వ్యతిరేకించారు. అనుకూల ఓట్లు మేజిక్ ఫిగర్‌ను (352 ఓట్లు) దాటకపోవడంతో బిల్లు వీగిపోయింది. స్పెషల్ మెజారిటీ సాధించాలంటే ఓటింగ్‌లో పాల్గొనే సభ్యులలో మూడింట రెండు వంతుల (2/3) మంది బిల్లుకు మద్దతు ఇవ్వాలి. వీరి సంఖ్య సభ మొత్తం సభ్యుల సంఖ్యలో (543) సగానికి పైగా ఉండాలి. ఈ రెండూ కుదిరితేనే స్పెషల్



మెజారిటీగా పరిగణిస్తారు. పార్లమెంటు వేదికగా తృణమూల్‌లో చీలిక తప్పదన్న అంచనాలు వెలువడుతున్న నేపథ్యంలో అధికార ఎన్‌డీఏ కూటమి సంఖ్యాబలం స్పెషల్ మెజారిటీకి మరింత చేరువ అవుతుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. తనకు 20 ఎంపీల మద్దతు ఉందని టీఎంసీ ఎంపీ కాకోలీ ఘోష్ దస్తీదార్ పేర్కొన్నారు. చట్టప్రకారం టీఎంసీలో చీలిక తెచ్చేందుకు ఆయనకు మరో ఎంపీ మద్దతు అవసరం. తరువాత వీరంతా లోక్‌సభలో ఒక బృందంగా ఎన్డీయేకు మద్దతు పలికే అవకాశం జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

# ‘బీజేపీ వారిని చేర్చుకోదు వారు వెళ్లిపోవడం మంచిదే’

**బంగాల్ :** మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌లో సంక్షోభం రోజురోజుకూ ముదరుతోంది. పార్టీకి చెందిన పలువురు బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకు మద్దతు తెలపాలని నిర్ణయించుకున్నట్లు స్పీకర్?కు లేఖ రాసిన మరుసటి రోజే ఆ పార్టీ వారిపై తీవ్రస్థాయిలో స్పందించింది. తిరుగుబాటు ఎంపీ చర్యలను నమ్మక ద్రోహంగా అభివర్ణించింది. రెండు ముఖాలు కలిగిన నాయకులు బయటకు వెళ్లిపోవడమే తామకు సంతోషమని టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. అయితే తిరుగుబాటు ఎంపీలను బీజేపీ కూడా చేర్చుకోదని, మరో పార్టీలో విలీనం కావాలంటే అవసరమైన సంఖ్యాబలం లేదని అన్నారు. ఈ అంశంపై స్పీకర్? నిర్ణయం తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ‘మీ వద్ద ముఖ్యమంత్రి పదవులు, ఈడీ, సీబీఐ వంటి కేంద్ర సంస్థలు, అధికార బలం ఉండొచ్చు. కానీ మా వద్ద ‘మా, మట్టి, మనుష్’, పార్టీ కార్యకర్తలు, బంగాల్ ప్రజలు ఉన్నారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నా నిబద్ధత యథాతథంగా ఉంది. టీఎంసీని బలహీనపరచేందుకు జరుగుతున్న ప్రయత్నాలు విజయవంతం కావు. ఈ నాయకులు గతంలో




టీఎంసీ కోసం ప్రచారం చేసి మమతా నాయకత్వాన్ని ప్రశంసించారు. ఇప్పుడు పార్టీ అధికారంలో లేకపోవడంతో విమర్శలు చేస్తున్నారు. అధికారానికి దూరంగా ఉండలేని నేతలే ఈ ఆరోపణలు చేస్తున్నారు. ఎవరికైనా వెళ్లాలనిపిస్తే వెళ్లొచ్చు. కానీ తృణమూల్ కాంగ్రెస్ లేదా మమతా బెనర్జీ పేరును ఉపయోగించకూడదు. ప్రజలకు నిజం తెలుసు. వారు మాతోనే ఉంటారు.’ అని కల్యాణ్ బెనర్జీ తెలిపారు. తిరుగుబాటు నేతలపై కీర్తి ఆజాద్ ధ్వజంటీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ కూడా తిరుగుబాటు నేతలపై మండిపడ్డారు. “మా, మట్టి, మనుష్ పేరుతో ఎన్నికల్లో గెలిచి ఎంపీలైన వారు ఇప్పుడు పార్టీపై విమర్శలు చేయడం ద్రోహంతో సమానం. ఎన్నికల ముందు సమస్యలు ఎందుకు చెప్పలేదు? ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు?” అని ప్రశ్నించారు. అంతేకా కుండా, పార్టీపై అసంతృప్తి ఉన్నవారు రాజకీయ నైతికత పాటించి రాజీనామా చేసి మళ్లీ ప్రజల తీర్పు కోరాలని సవాల్ విసిరారు. బీజేపీలో చేరాలనుకుంటే వెళ్లొచ్చు. కానీ టీఎంసీ పేరును ఉపయోగించకండని స్పష్టం చేశారు. మమతా బెనర్జీపై విమర్శలు చేసే వారిని ద్రోహురాజీనామా చేసి మళ్లీ ప్రజల తీర్పు లుగా అభివర్ణించిన ఆయన, స్పీకర్‌కు సమర్పించారని చెబుతున్న లేఖ ఇప్పటివరకు బహిర్గతం కాలేదని పేర్కొన్నారు. ‘వైరల్ జాబితా నకిలీదేఇదిలా ఉండగా, టీఎంసీకి చెందిన 20 మంది ఎంపీలు ఎన్?డీఏకు మద్దతు ఇవ్వనునారంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న జాబితాను కీర్తి ఆజాద్ ఖండించారు. ఆ జాబితా పూర్తిగా నకిలీదని, బీజేపీ సృష్టించిన తప్పుడు ప్రచారమని ఆరోపించారు. ఆ జాబితాలో పేర్లు ఉన్న పలువురు ఎంపీలు ఇప్పటికే తాము ఎలాంటి పత్రాలపై సంతకాలు చేయలేదని స్పష్టం చేశారని తెలిపారు. పార్టీని చీల్చే ప్రయత్నం విఫలమైందని ఆయన పేర్కొన్నారు. టీఎంసీలో పెద్ద ఎత్తున అసంతృప్తి: బీజేపీమరోవైపు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాల్లా మాత్రం టీఎంసీలో తీవ్ర అసంతృప్తి నెలకొన్నట్లు ఆరోపించారు. సుమారు 60 మంది ఎమ్మెల్యేలు తామే “అసలైన టీఎంసీ” అని చెబుతున్నారని, వారు మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ నాయకత్వానికి దూరమవుతున్నారని వ్యాఖ్యానించారు. ఎంపీలు కూడా అభిషేక్ బెనర్జీ నాయకత్వంలోని టీఎంసీలో కొనసాగలేమని భావిస్తున్నారని ఆయన ఆరోపించారు. తిరుగుబాటు నేతలను ఒప్పించే ప్రయత్నాలుపార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని చక్కదిద్దేందుకు టీఎంసీ ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. పార్టీ ఎంపీ అభిషేక్ బెనర్జీ తిరుగుబాటు ఎంపీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మమతా బెనర్జీతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ తిరిగి పార్టీలో కొనసాగాలని కోరుతున్నప్పటికీ, వారు తమ నిర్ణయంపై కట్టుబడి ఉన్నట్లు సమాచారం.

# అయోధ్య రామమందిరానికి రూ.500 కోట్లకు పైగా విరాళాలు

**అయోధ్య:** అయోధ్య రామమందిరాన్ని సందర్శించే భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతుండటంతో విరాళాలు కూడా భారీగా అందుతున్నాయి. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగినప్పటి నుంచి సుమారు 15 కోట్లకు పైగా ప్రజలు ఆలయాన్ని సందర్శించినట్లు ట్రస్ట్ వెల్లడించింది. ఫలితంగా రూ.500 కోట్లకు పైగా విరాళాలు అందాయని వివరించింది. వీటిని పారదర్శకంగా సురక్షితంగా భద్రపరుస్తున్నట్లు తెలిపింది. గణాంకాల ప్రకారం ఒక్కో భక్తుడి నుంచి సగటున రూ.33 కంటే ఎక్కువ విరాళం లభిస్తోందని వివరిం చింది. రామమందిరంలో విరాళాల ప్రక్రియను సులభతరం చేయడానికి ఆరు పెద్ద హుండీలను ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్? అధికారులు తెలిపారు. వీటికి అదనంగా మందిర ప్రాంగణంలోని ఇతర ఆలయాల వద్ద మరో 12 విరాళాల హుండీలను ఉంచినట్లు చెప్పారు. భక్తులు తమ ఇష్టానుసారం నగదు రూపంలో విరాళాలు ఇచ్చి, వెంటనే కంప్యూటరైజ్డ్ రసీదును పొందేందుకు



వీలుగా నాలుగు కౌంటర్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ విధానం భక్తులు సులభంగా విరాళాలు ఇవ్వడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పైసాకు కచ్చితమైన లెక్కలు ఉన్నాయని, ఎటువంటి అక్రమాలు జరగలేదని ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ సహా ఇతర అధికారులు నిరంతరం స్పష్టం చేస్తున్నారు. రామమందిరానికి ప్రస్తుతం రోజుకు సగటున రూ.8 నుంచి రూ. 10 లక్షల వరకు విరాళాలు అందుతున్నాయి. ఈ మొత్తం ప్రధానంగా విరాళాల హుండీలు, కౌంటర్ల ద్వారానే వస్తున్నాయి. రామ్ లల్లాను దర్శించు కునేటప్పుడు భక్తులు నేరుగా విరాళాల పెట్టెల్లో డబ్బు వేస్తుంటారు. అదే కౌంటర్ల వద్ద విరాళాలు ఇచ్చేటప్పుడు రసీదు తీసుకునే విధానం ఉంటుంది. పారదర్శకత కోసం విరాళాల ప్రక్రియ అంతా జజుఎ నిఘాలోనే జరుగు తుంది. డబ్బును లెక్కించే ప్రదేశంలో వాయిస్ రికార్డింగ్ సదుపాయంతో కూడిన ఆధునిక జజుఎ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. డబ్బును లెక్కించడానికి ఒక ప్రత్యేక ఏజెన్సీని నియమించారు. ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్టుల్లో ఈ లెక్కింపు ప్రక్రియను నిర్వహిస్తారు. వీరికి అదనంగా ట్రస్ట్ నియమించిన అధికారులు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు కూడా ఈ ప్రక్రియలో సహాయపడతారు. భక్తులు అందించిన విరాళాలను లెక్కించిన తర్వాత ఆ నిధులను ‘శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్’ ఖాతాలో జమ చేస్తారు. నిర్ణీత పరిమితులకు అనుగుణంగా డబ్బును బ్యాంక్ ఖాతాలో జమ చేసి మిగిలిన నిధులను ఒక సంచిలో సీల్ చేసి సురక్షితమైన గదిలో భద్రపరుస్తారు. ఆన్‌లైన్ మాధ్యమాలు, చెక్కులు, ఖూ× లేదా విరాళాల పెట్టెల ద్వారా ట్రస్ట్‌కు అందిన నిధులపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆడిట్ నిర్వహిస్తారు. ఇందుకోసం చార్టర్డ్ అకౌంటెంట్లను నియమించారు. అలాగే ఈ ప్రక్రియలో అంతర్గత బ్యాంక్ సిబ్బంది, అధికారులు కూడా పాల్గొంటారు. ఈ ఆడిట్‌లో ఆదాయం, వ్యయంతో సహా ప్రతి రూపాయికి సంబంధించిన వివరమైన లెక్కల పరిశీలన ఉంటుంది. ఈ ఆర్థిక వివరాలు సమర్పించిన తర్వాత సమావేశాల సమయంలో దాని నిర్వాహక సభ్యులు పరిశీలిస్తారు.

# మనీల్యాండరింగ్ కేసు.. పినరయి విజయన్ కూతురికి ఈడీ సమన్లు

**తిరువనంతపురం, జూన్ 9:** సీఎమ్ఆర్ఎల్–ఎక్సాలాజిక్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ కేసుకు సంబంధించి ‘ది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్’ కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు వీణా విజయన్‌కు సమన్లు జారీ చేసింది. జూన్ 12వ తేదీన (శుక్రవారం) కొచ్చిలోని ఆఫీస్‌లో విచారణకు హాజరుకావాల ని ఆదేశించింది. వీణా విజయన్‌తో పాటు 9మందికి ఈడీ సమన్లు జారీ చేసింది. పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌కు చెందిన ఐటీ కన్సల్టెన్సీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. ప్రైవేట్ మైనింగ్ కంపెనీ అయిన సీఎమ్ఆర్ఎల్‌తో ఓ ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం కింద సీఎమ్ఆర్ఎల్ కంపెనీ.. వీణా విజయన్ కంపెనీకి 1.72 కోట్ల రూపాయల నుంచి 2.78 కోట్ల రూపాయల వరకు



చెల్లించింది. అయితే, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి ఎలాంటి ఐటీ సేవలు అందించకుండానే ఈ మొత్తాన్ని చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యమంత్రితో ఉన్న కుటుంబ సంబంధాల వల్లే ఈ అక్రమ చెల్లింపులు జరిగాయని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వీణా విజయన్‌పై కంపెనీల చట్టం కింద కేసు నమోదు చేసింది.

# దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలను ఎస్సీలుగానే గుర్తించాలి




**న్యూఢిల్లీ, జూన్ 8 :** దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలను ఎస్సీలుగానే గుర్తించాలని జాతీయ దళిత జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. దళితులు మతం మారినంత మాత్రాన వారి కులం మారినట్లు కాదన్నారు. క్రైస్తవం, ఇస్లాంలోకి వెళ్లిన దళితులను, ముస్లింలోని దూదేకుల, నూర్‌భాషా వర్గాలను ఎస్సీలుగా గుర్తించకపోతే భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఢిల్లీలోని ఏపీభవన్‌లో జాతీయ దళిత జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించింది. మతం మారిన దళితులను టార్గెట్ చేస్తూ వారిపై కేంద్రంలోని బీజేపీ సర్కారు వివక్షను చూపుతోందని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ ఆరోపించారు. ఎస్సీలపై దేశవ్యాప్తంగా దాడులు పెరుగుతున్నాయని, దీన్ని అరికట్టేందుకు అందరూ ఒక తాటిపైకి రావాల్సిన అవసరముందని మాజీ ఎంపీ హర్షకుమార్ పిలుపునిచ్చారు. జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ దళిత క్రైస్తవులకు అనుకూలంగా నివేదిక ఇవ్వాలని గాలి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు.

# అమిత్ షా ఫోన్ రాగానే నైతికత మాయమవుతుందా

**బంగాల్ :** పార్టీ మారుతున్న రాజకీయ నాయకులపై తృణ మూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోశ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పి ంచారు ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఒక పార్టీ గుర్తుపై పోటీ చేసి, ఓటమి ఎదురైన వెం టనే మరో పార్టీలో చేరడం నైతిక విలువలకు విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. ఈ తరహా రాజకీయ ఫిరాయింపులను సిగ్గుచేటుగా అభివర్ణించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేస్తూ బంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ పట్ల ఉన్న తన విధేయతను పునరుద్ఘాటించారు. అదే సమయంలో బీజేపీ ముఖ్యంగా కేంద్ర మంత్రి అమిత్ షా పై విమర్శలు గుప్పించారు. తాను 2024లో ప్రజా జీవితంలోకి రావడానికి ఉన్న కారణాలను వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ దేశంలోని ప్రజాస్వామ్య



విలువలను దెబ్బతిస్తోందనే ఆందోళనతోనే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిపక్షాలు చేస్తున్న పోరాటాన్ని తాను నమ్ముతున్నానని, ఆ నమ్మకంలో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువల పరిరక్షణ తన రాజకీయ ప్రయాణానికి ప్రధాన కారణమని చెప్పారు. మమతా నాయకత్వంపై ప్రశంసలుబంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని సాగరిక ఘోశ్ స్పష్టం చేశారు. మహిళలకు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికీ మమతా విశ్వాసం ఉందని సాగరిక ఘోశ్ స్ఫూర్తిదాయక నాయకురాలని కొనియాడారు. ధైర్యం, విలువల ఆధారిత రాజకీయాలకు ఆమె ప్రతీకగా నిలిచారని పేర్కొంటూ, గతంలోనూ, ప్రస్తుతం కూడా, భవిష్యత్తులోనూ ఆమె నాయకత్వాన్ని విశ్వసిస్తానని వెల్లడించారు. ‘ఓటమితో మారిపోయే సిద్ధాంతాలా?’ ఎన్నికల్లో ఒక పార్టీ గుర్తుపై పోటీ చేసి, ఆ పార్టీ నాయకత్వాన్ని ప్రజల ముందుంచి ఓట్లు అడిగి గెలిచిన తర్వాత, ఫలితాలు ప్రతికూలంగా వచ్చిన వెంటనే పార్టీని వీడే నాయకులపై సాగరిక ఘోశ్ ప్రశ్నలు సంధించారు. నిజమైన రాజకీయ విశ్వాసాలు ఉంటే అవి ఎన్నికల ఫలితాల ఆధారంగా మారకూడదని అన్నారు. ఒక పార్టీ మద్దతుతో, ఆ పార్టీ కార్యకర్తల కృషితో, నాయకుల ప్రజాదరణతో విజయం సాధించిన నాయకులు తర్వాత పార్టీని విడిచిపెట్టడం ఓటర్ల నమ్మకానికి ద్రోహమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్? షా పేరును ప్రస్తావిస్తూ సాగరిక ఘోశ్ ఘాటుగా స్పందించారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత నాయకుల విధేయత కేవలం విజయాల వరకే పరిమితమా అని ప్రశ్నించారు.

# ట్రంప్‌కు వీసా దెబ్బ !




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మహాశయుడికి ఎదురుగాలి వీస్తోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఇప్పటికే ఇరాన్‌పై యుద్ధం చేయడాన్ని అమెరికా పౌరులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు. ఇక ప్రపంచమంతా కూడా ట్రంప్ యుద్ధ పిపాసపై మండిపడుతోంది. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో పడ్డాయి. ఇంధనం దొరక్క అనేక దేశాలు అల్లాడి పోతున్నాయి. ఈ తరుణంలో ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా విదేశీ వృత్తి నిపుణుల హెచ్1బీ వీసాలకు ట్రంప్ సర్కార్ విధించిన లక్ష డాలర్ల ఫీజు చట్టవిరుద్ధమంటూ అమెరికాలోని బోస్టన్ ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుతో అనేక కంపెనీలకు ఊరట లభించినట్లయ్యింది. దీనిపై ప్రవాస భారతీయ సంఘాలు, డెమోక్రాట్లతో పాటు ట్రంప్ సొంత పార్టీ అయిన రిపబ్లికన్ నేతలూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ పరిణామాలు వీసాల జారీపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయన్న చర్చ జరుగుతోంది. అలాగే ఈ తీర్పుతో భారతీయులకు ప్రయోజనం ఎంతన్నది కూడా చర్చిస్తున్నారు. అమెరికా హెచ్-1బీ అనేది.. నాన్ ఇమిగ్రెంట్ వీసా. ప్రధానంగా ప్రత్యేక వృత్తుల్లో సాంకేతిక నైపుణ్యమున్న విదేశీయులను ఉద్యోగాల్లో నియమించుకోవటానికి యూఎస్ కంపెనీలను ఇది అనుమతిస్తుంది. అగ్రరాజ్యం ఏటా 65వేల మందికి ఈ వీసాలను జారీ చేస్తుంది. దీంతోపాటు అక్కడే మాస్టర్స్ చేసిన మరో 20వేల మందికి ఇవ్వాలనే నిబంధన ఉంది. అంటే మొత్తంగా ఏటా 85వేల హెచ్-1బీ వీసాలు జారీ అవుతుంటాయి. ఈ వీసాలు పొందినవారిలో దాదాపు 70శాతం మంది భారతీయులే ఉంటున్నారు. ఆ తర్వాత చైనా రెండో స్థానంలో ఉంది. సాధారణంగా వీసాల కోసం అయ్యే ఖర్చును కంపెనీలు భరిస్తాయి. గతంలో ఇందుకోసం 2 వేల నుంచి 5 వేల డాలర్ల వరకూ ఖర్చు కాగా.. గతేడాది సెప్టెంబరులో ఈ వీసా ఫీజును ట్రంప్ ఏకంగా లక్ష డాలర్లకు పెంచేసారు. విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా కంపెనీలు అమెరికన్లను నియమించుకోవాలనే ఉద్దేశంతో ఈ ఫీజును పెంచారు. దీంతో భారతీయులపై పెను ప్రభావమే పడింది. ఈ స్థాయిలో ఫీజును భరించలేక చాలా కంపెనీలు హెచ్-1బీ నియామకాలను తగ్గించాయి. ఈ ఫీజును సవాల్ చేస్తూ పలు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే హెచ్-1బీ వీసా ఫీజులపై విచారణ జరిపిన బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు.. అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలపనందున దానిని చట్టవిరుద్ధ పన్నుగా పరిగణిస్తున్నామని స్పష్టం చేసింది. ఈ ఫీజు చెల్లబోదంటూ కీలక తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా కంపెనీలపై తక్షణ ఆర్థికభారం తగ్గినట్లయ్యింది. అయితే, తీర్పు నేపథ్యంలో ఈ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తారా అంటే కాదనే సమాధానమే వినిపిస్తోంది. బోస్టన్ కోర్టు తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేస్తామని వైట్‌హౌస్ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. అదే జరిగితే.. మరికొన్ని నెలల పాటు ఈ అంశం న్యాయస్థానాల్లో మగ్గనుంది. గతంలో కింది కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ సర్కారు అప్పీల్ చేసి గెలిచిన సందర్భాలూ ఉన్నాయి. దీన్నిబట్టి చూస్తే.. ఫీజు భారం నుంచి కంపెనీలకు పూర్తి మినహాయింపు దక్కనట్టే..! ఈ తీర్పు వల్ల ఏటా ఇచ్చే హెచ్-1బీ కోటాలో ఎలాంటి మార్పు ఉండదు. వీసా వస్తుందన్న గ్యారెంటీ కూడా లేదు. కాకపోతే.. ప్రస్తుతానికి ఫీజు భారం తగ్గడంతో ఈ అవకాశాన్ని అమెరికా కంపెనీలు సద్వినియోగం చేసుకునే వీలుంది. ఇప్పటికే వృత్తి నిపుణుల కొరతతో సతమతమవుతున్న కంపెనీలు.. మళ్లీ విదేశీ ఉద్యోగుల నియామకాలు పెంచుకునే వీలుంది. సాధారణంగా వీరిలో అత్యధిక అవకాశాలు భారతీయులకే దక్కుతాయి కాబట్టి.. మనవాళ్లకు కొంతమేర ఉపశమనం లభించినట్లేనని వృత్తి నిపుణులు భావిస్తున్నారు. అయితే అనేక వివాదాస్పద నిర్ణయాలతో ట్రంప్ ప్రజలను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఈ వీసా నిబంధనల కారణంగా అమెరికాకు వచ్చే వృత్తి నిపుణులకు కొరత ఏర్పడింది. ఈ క్రమంలో హెచ్-1బీ వీసా ఫీజుపై ట్రంప్ నిర్ణయాన్ని కొట్టివేస్తూ.. ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అమెరికా లోని ప్రవాస భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఫౌండేషన్ ఫర్ ఇండియా అండ్ ఇండియన్ డయాస్పోరా స్టడీస్ కి చెందిన చీఫ్ స్పందించారు. హెచ్-1బీ వీసా రుసుముపై ఫెడరల్ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఆధారిత వలసల వ్యవస్థపై స్థిరత్వాన్ని ఇది తిరిగి తీసుకొస్తుందన్నారు. అమెరికాలో సాంకేతిక, ఆరోగ్య సంరక్షణ, అధునాతన తయారీ రంగాల వృద్ధికి ప్రపంచంలోని ప్రతిభావంతులు అవసరమని ఇక్కడి నిపుణులు అభిప్రయాపడ్డారు. విధానపరమైన మార్పులు, చట్టబద్ధమైన అధికారం, ఆర్థిక గణాంకాలపై ఆధారపడి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇండియాస్పోరా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ జోషిపురా కోర్టు తీర్పుపై హర్షాతిరేకాలు తెలియజేశారు. అయితే, ట్రంప్ యంత్రాంగం ఈ విషయాన్ని ఇంతటితో ముగుస్తుందా.. లేదా అనే దానిపై అనుమానం వ్యక్తంచేశారు. ట్రంప్ యంత్రాంగానికి, న్యాయవ్యవస్థలకు మధ్య ఇటీవల జరిగిన పలు వివాదాలను ప్రస్తావించారు. చట్టానికి విరుద్ధంగా.. విధానపరమైన అంశాలతో అమెరికా ప్రభుత్వం హెచ్-1బీ వీసాదారుల కు మరిన్ని అడ్డంకులు సృష్టించవచ్చని హెచ్చరించారు. హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ గతేడాది సెప్టెంబరులో ట్రంప్ తీసుకొన్న నిర్ణయం సంచలనం సృష్టించింది. ట్రంప్ నిర్ణయాన్ని యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు డెమోక్రటిక్ రాష్ట్రాలు కోర్టులో సవాల్ చేశాయి. ఈక్రమంలో బోస్టన్‌లోని ఫెడరల్ కోర్టు ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్ధమైనదని ప్రకటించింది. అమెరికా కాంగ్రెస్ ఆమోదం లేకుండా అధ్యక్షుడు మాత్రమే దీనిపై నిర్ణయం తీసుకోలేరని స్పష్టం చేసింది. అయితే, ఈ తీర్పుపై ట్రంప్ యంత్రాంగం అప్పీల్ చేయనున్నట్లు తెలుస్తోంది.

# గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతి

**- మలక్కా జలసంధికి అతిసమీపంలో జీఎన్ఐ ప్రాజెక్టు**



**న్యూఢిల్లీ,జూన్9:** గ్రేట్ నికోబార్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్రం అనుమతులు ఇచ్చింది. రూ.13వేల కోట్లతో పౌర-సైనిక విమానాశ్రయాన్ని నిర్మించనుంది. ఐఎన్ఎస్ బాజ్ వద్ద ఇప్పటికే ఉన్న నావికాదళ విమానాశ్రయాన్ని విస్తరించే ఆలోచనను పక్కనపెట్టింది. పర్యావరణపరంగా వైవిధ్యమైన ద్వీపంలో రూ.81వేల కోట్లతో ప్రకటించిన గ్రేట్ నికోబార్ ఐలాండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఇప్పటికే రాజకీయ దుమారం రేపుతోంది. ఈక్రమంలోనే ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం గమనార్హం. పౌర, సైనిక అవసరాలు తీరేలా గలాథియా బే సమీపంలోని చింగెన్ వద్ద ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. భౌగోళిక పరిమితుల వల్ల ఇప్పటికే ఉన్న ఐఎన్ఎస్ బాజ్ ఎయిర్‌స్టేషన్ వద్ద రన్‌వేను విస్తరించేందుకు దీర్ఘకాలికంగా ఉన్న ప్రణాళికను పక్కనపెట్టాల్సి వచ్చింది. రానున్న ఐదేళ్లలో దీని నిర్మాణం పూర్తికావొచ్చని సమాచారం. నికోబార్ దీవి మలక్కా జలసంధికి అతిసమీపంలో ఉండటంతో జీఎన్ఐ ప్రాజెక్టు వ్యూహాత్మక ప్రాధాన్యం సంతరించుకుందని రక్షణరంగ వర్గాలు వివరించాయి. జలసంధికి సమీపంలోనే యుద్ధ నౌకలు, వైమానిక సదుపాయాలు ఉండటం నిఘాకు ఎంతో కీలకం కానుందన్నాయి. చైనాకు చెందిన 80 శాతం చమురు, 70 శాతం సహజవాయువు మలక్కా జలసంధి మీదుగా రవాణా అవుతుందని వెల్లడించాయి. రూ.81వేల కోట్ల గ్రేట్ నికోబార్ ఐలాండ్ (ఉఔఐ) డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద తలపెట్టిన మౌలిక సదుపాయాల్లో ఎయిర్‌పోర్ట్ ఒకటి. అండమాన్ నికోబార్ ఐలాండ్‌ను ఆర్థిక, వ్యూహాత్మక హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్రం ఈ ప్రాజెక్ట్‌ను ముందుకుతీసుకువచ్చింది. ఈ ప్రాజెక్టును విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇది దేశ సహజ, గిరిజన వారసత్వ సంపదకు వ్యతిరేకంగా ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 160 చదరపు కిలోమీటర్ల మేర లక్షల చెట్లను నరికివేయాల్సి వస్తుందని, ఇది అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న విధ్వంసమని మండిపడ్డారు.

# వీణా విజయన్‌కు ఇడి నోటీసులు

**• 12న కొచ్చిలో విచారణకు హాజరు కావాలని ఆదేశం**



**తిరువనంతపురం,జూన్9:** సీఎమ్ఆర్ఎల్-ఎక్సాలాజిక్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ కేసుకు సంబంధించి 'ది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' కేరళం మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూతురు వీణా విజయన్‌కు సమన్లు జారీ చేసింది. జూన్ 12వ తేదీన శుక్రవారం కొచ్చిలోని ఆఫీస్‌లో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. వీణా విజయన్‌తో పాటు 9మందికి ఈడీ సమన్లు జారీ చేసింది. పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌కు చెందిన ఐటీ కన్‌స్టలెన్సీ సంస్థ ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. ప్రైవేట్ మైనింగ్ కంపెనీ అయిన సీఎమ్ఆర్ఎల్‌తో ఓ ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం కింద సీఎమ్ఆర్ఎల్ కంపెనీ.. వీణా విజయన్ కంపెనీకి 1.72 కోట్ల రూపాయల నుంచి 2.78 కోట్ల రూపాయల వరకు చెల్లించింది. అయితే, ఎక్సాలాజిక్ సొల్యూషన్స్.. సీఎమ్ఆర్ఎల్ కంపెనీకి ఎలాంటి ఐటీ సేవలు అందించకుండానే ఈ మొత్తాన్ని చెల్లించినట్లు దర్యాప్తులో తేలింది. ముఖ్యమంత్రితో ఉన్న కుటుంబ సంబంధాల వల్లే ఈ అక్రమ చెల్లింపులు జరిగాయని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. నేపథ్యంలోనే సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ వీణా విజయన్‌పై కంపెనీల చట్టం కింద కేసు నమోదు చేసింది. అంతేకాదు.. ఈ నిధుల మళ్లింపుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీ లాండరింగ్ చట్టంకింద విచారణ చేపట్టింది. ఈ కేసులో ఈడీ విచారణను రద్దు చేయాలని కోరుతూ సీఎంఆర్ఎల్ సంస్థ కేరళం హైకోర్టును ఆశ్రయించింది. మే 26వ తేదీన విచారణ చేపట్టిన న్యాయస్థానం.. సీఎంఆర్ఎల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కోర్టు తీర్పునిచ్చిన మరుసటి రోజే ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. తిరువనంతపురంలోని విజయన్ అద్దె ఇంటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 10 ప్రాంతాల్లో సోదాలు చేశారు. ఇప్పుడు వీణా విజయన్‌కు నోటీసులు ఇచ్చారు.

# కాంగోను వణికిస్తున్న ఎబోలా



**• ఇప్పటికే 101 మంది మృత్యువాత**

**న్యూఢిల్లీ,జూన్9:** మధ్య ఆఫ్రికా దేశం కాంగోలో ఎబోలా వైరస్ విజృంభిస్తోంది. ఈ వైరస్ కారణంగా ఇక్కడ ఇప్పటివరకు 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళనను రేకెత్తిస్తోంది. ఈ మేరకు కాంగో ఆరోగ్య అధికారులు ఓ ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటన ప్రకారం.. కాంగోలో ఇప్పటివరకు 550కి పైగా ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. వారిలో 101 మంది ప్రాణాలు కోల్పోగా.. 19 మంది కోలుకున్నారు. మరో 309 మంది ఎబోలా అనుమానితులు ఐసోలేషన్‌లో ఉన్నారు. ఆదివారం ఒక్కరోజే ఇటురి, నార్త్ కిపులలో 35 కొత్త కేసులు నమోదవగా, మరో 10 మంది మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం వైరస్ తీవ్రత పెరుగుతోందని, కొన్నిరోజుల తర్వాత తీవ్రత తగ్గే అవకాశం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. వ్యాధి నిర్ధరణ.. వైరస్‌కు సరైన టీకా, చికిత్స లేకపోవడం సవాళ్లుగా మారాయని తెలిపారు. కేసుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (చఊఒక్ష) హెచ్చరికలు జారీ చేసింది. ప్రాంతీయంగా ఈ వ్యాధి మరింత వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొంది. ఇక, ఉగాండాలో 19 ఎబోలా కేసులు నిర్ధరణ అయ్యాయి. కాగా.. రెండు మరణాలు చోటుచేసుకున్నాయి.

# 'సంస్కరణలకు' వంత పాట



నయా ఉదారవాద విధానాలను అమలు చేసిన ఫలితంగా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలోకి జారిపోయిన ప్రతీ సందర్భంలోనూ మరింత ఎక్కువగా ఆ నయా ఉదారవాద 'సంస్కర ణలనే' అమలు చేయడమే సంక్షోభానికి పరిష్కారం అంటూ నయా ఉదారవాదం తరఫున వకాల్తా పుచ్చుకున్న సమర్థకులు ముందుకొస్తూ వుండడం గమనించవలసిన అంశం. రష్యాలో ఇది బాగా వ్యక్తం అయింది. అక్కడ నయా ఉదారవాద విధానాలను అమలు చేసిన కారణంగా రష్యన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలోకి లోతుగా కూరుకు పోయింది. అలా సంక్షోభం తలెత్తిన ప్రతీ సందర్భంలోనూ మరింత ఎక్కువగా నయా ఉదారవాద సంస్కరణలను అమలు చేయాలంటూ నయా ఉదారవాద సమర్థకులు పరిష్కారాన్ని ప్రతిపాదిస్తూ వచ్చారు. దాని ఫలితంగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఒక చిన్న గుంపుగా ఉండే బడా కుబేరుల ఇనుప చేతుల్లో చిక్కుకుపోయింది. వ్లాదిమిర్ పుతిన్ గురించి ఎవరేం భావిస్తున్నా, అతడు ఆ దేశ ఆర్థిక వ్యవస్థను ఆ బడా కుబేరుల గుప్పెట్లోంచి విడిపించి బైటకు తీసుకు రాగలిగాడు. ఇప్పుడు ఇండియాలో కూడా అటువంటి పరిస్థితే కళ్లకి కనిపిస్తోంది. ప్రస్తుతం చాలా వేగంగా మన రూపాయి విలువ పడిపోతోతంది. ద్రవ్యోల్బ ణం వేగం పుంజుకుంటోంది. ఇది మన దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభం గుప్పెట్లో చిక్కుకుపోతోందని సూచిస్తోంది. ఇటీవల కాలంలో రూపాయి విలువ పతనం వేగం పెరిగింది. అయితే ఈ పతనం చాలా కాలం నుండీ కొనసాగుతున్న పరిణామమే.

బుధవారం, జూన్ 10, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వర్షాలను కురిపించే నాగదేవుడు- శ్రీకృష్ణుడే నియమించిన వర్షాధిపతి ఆలయం ఎక్కడుందో తెలుసా?





సాధారణంగా మన పురాణాల ప్రకారం ఇంద్రుని వర్షాలకు అధిపతిగా భావిస్తారు. ఇంద్రుని అనుగ్రహం ఉంటేనే వర్షాలు బాగా కురుస్తాయని, పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వాసం. కానీ హిమాలయాల్లో మహాభారత కాలం నాటి పరాక్రమవంతుడైన వీరుని సాక్షాత్తు శ్రీకృష్ణుడే వర్షాలకు అధిపతిగా నియంచాడని చెబుతారు. ఆధ్యాత్మిక రహస్యాలు, ప్రకృతి సౌందర్యాలు మేళవింపుతో వెలసిన కమ్రూ నాగ్ ఆలయంలో ఈ వర్షాధిపతి నాగదేవుడు వెలసి ఉన్నాడు. ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆధ్యాత్మికత ప్రకృతి అద్భుత సంగమం కమ్రూ నాగ్ ఆలయం!**

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాకు చెందిన ఎత్తైన, రహస్యమైన కొండల మధ్య వెలసిన కమ్రూ నాగ్ ఆలయం దైవభక్తి, దైవ రహస్యం, ప్రకృతి యొక్క అద్భుత సంగమంగా పరిగణించబడుతుంది. సముద్ర మట్టానికి సుమారు 3334 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ ఆలయం, దట్టమైన దేవదారు అడవులు, పవిత్రమైన సరస్సు మధ్య వెలసి ఉంది. కొండల్లో, గుట్టల్లో అత్యంత ప్రయాసతో కూడిన ప్రయాణం చేసి ఈ ఆలయానికి చేరుకోవాల్సి ఉంటుంది. పర్వతారోహకులు, సాహసయాత్రలపై ఆసక్తి ఉన్నవారు ఎక్కువగా ఈ ఆలయాన్ని సందర్శిస్తుంటారు. ప్రశాంతతకు నిలయమైన ఈ ప్రదేశంలో కొంతకాలం, ధ్యానం తపస్సు చేసుకోవడానికి పలువురు ఆసక్తి చూపిస్తారు. ఈ ఆలయంలో వెలసిన దేవుణ్ణి వర్షాల దేవుడని అంటారు.

**వర్షాల దేవుడు**

కమ్రూ నాగ్ దేవుడిని హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాల దేవుడుగా పూజిస్తారు. వర్షాలు పడనప్పుడు లేదా కరువు లాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు, కమ్రూ నాగ్ దేవుడిని ప్రార్థిస్తే ఆయన కృపతో వర్షాలు కురుస్తాయని స్థానికుల నమ్మకం. రైతులు ముఖ్యంగా ఈ దైవాన్ని తమ పంటల రక్షక దైవంగా భావించి పూజిస్తారు.

**పౌరాణిక నేపథ్యం**

వ్యాస మహర్షి రచించిన మహాభారతంలో ఈ ఆలయం ప్రస్తావన ఉంది. పౌరాణిక విశ్వాసం ప్రకారం కమ్రూ నాగ్ దేవుడు మహాభారత కాలం నాటి అత్యంత శక్తివంతమైన యక్ష యోధుడైన 'రత్నయక్ష' రూపమని అంటారు. మహాభారత యుద్ధ ఫలితాన్ని మార్చగలంతటి పరాక్రమవంతుడు ఈ దేవుడని విశ్వాసం. శ్రీకృష్ణుడు ఆయన శక్తిని, తపస్సును చూసి ఆయనను దేవతా రూపంలో ప్రతిష్ఠించారని, తదనంతర కాలంలో ఆయన నాగదేవతగా, వర్షాల దేవుడిగా ప్రసిద్ధి చెందారని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**ఆలయ విశేషాలు**

గర్భాలయంలో వెలసిన కమ్రూ నాగ్ దేవుడు లోహ విగ్రహంగా వెలసి పూజలందుకుంటున్నాడు. కమ్రూ నాగ్ దేవుడు రాజసం ఉట్టిపడే ఆసనంపై కొలువై కనిపిస్తారు. స్థానిక నమ్మకం ప్రకారం కమ్రూ నాగ్ స్వ రూపం శక్తి, న్యాయం, రక్షణ, సమృద్ధికి ప్రతీకగా భావిస్తారు. భక్తిశ్రద్ధలతో కమ్రూ నాగ్ దేవుని పూజిస్తే, ఆ పూజలు తప్పకుండా ఫలిస్తాయని విశ్వాసం. అంతేకాదు కమ్రూ నాగ్ దేవుడు భక్తుల ప్రార్థనలు ఖచ్చితంగా ఆలకిస్తారని, అన్యాయం చేసేవారిని శిక్షిస్తారని భక్తులు నమ్ముతారు.

**రహస్యాల నిలయం – కమ్రూ నాగ్ సరస్సు**

ఈ ఆలయంలోని కమ్రూ నాగ్ సరస్సు ఎన్నో రహస్యాలు నిలయం. శతాబ్దాలుగా భక్తులు ఇక్కడ బంగారం, వెండి, ఆభరణాలు, నాణేలు, ధనం సమర్పిస్తూ వస్తున్నారు. ఇదంతా దేవుని ఆస్తి అని, దీనిని సరస్సు నుంచి బయటకు తీయడం అరిష్టమని నమ్ముతారు. జానపద కథల ప్రకారం, ఈ సరస్సు లోపల నేటికీ కోట్ల విలువైన నిధి దాగి ఉందని విశ్వసిస్తారు. అయితే ఆ నిధిని బయటకు తీయడానికి కానీ, స్వాధీనం చేసుకోవడానికి కానీ ఇప్పటివరకు ఎవరూ సాహసించలేదు.

**వార్షిక ఉత్సవం**

ప్రతి సంవత్సరం జూన్ నెలలో ఇక్కడ భారీ మేళా పేరిట ఒక జాతర నిర్వహిస్తారు. దీనికి హిమాచల్ రాష్ట్రంతో పాటు దూరప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ జాతర సందర్భంగా ఢోలు, నగారాల ధ్వనులతో, దేవతా రథాలు, సాంప్రదాయ నృత్యాలు భక్తిభావంతో ఇక్కడి వాతావరణమంతా దివ్యంగా మారుతుంది. ఆ సమయంలో భక్తులు అనిర్వచనీయమైన అనుభూతికి లోనవుతారు. దట్టమైన మేఘాలు, పర్వతాల మధ్య ఉన్న ఈ ప్రదేశం సాక్షాత్తూ ఆ దేవ దేవుడే ఇక్కడ నివసిస్తున్నాడా అనే అనుభూతిని కలిగిస్తుంది.

**ప్రాచీన సంస్కృతికి సజీవ సాక్ష్యం**

కమ్రూ నాగ్ ఆలయం కేవలం ఒక పుణ్యక్షేత్రం మాత్రమే కాదు, హిమాచల్ యొక్క ప్రాచీన దేవతా సంస్కృతికి, లోక విశ్వాసానికి, సనాతన సంప్రదాయానికి సజీవ ప్రతీక. ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు ప్రకృతి సౌందర్యాన్ని దర్శించిన మధురానుభూతిని, భక్తి విశ్వాసాలను, అంతుచిక్కని రహస్యాలకు సంబంధించిన అద్భుతమైన అనుభూతిని తనతో తీసుకు వెళ్తాడు. మనం కూడా కమ్రూ నాగ్ ఆలయాన్ని సందర్శించి వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థిద్దాం. జై కమ్రూ నాగ్ దేవ్

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు

# బహుభాషా నైపుణ్యంతో మెదడుకు మేలు - అందుకే పిల్లలకు ఎక్కువ భాషలు నేర్పించాలట!



అప్పుడప్పుడే మాటలు నేర్చుకొంటున్న చిన్నారులు స్కూల్లో చేరే వరకు కుటుంబ సభ్యుల మధ్యే ఉంటారు. దీంతో పేరెంట్స్, ఇంట్లో వాళ్లు ఏ భాష మాట్లాడితే దాన్నే అనుకరిస్తుంటారు. స్కూల్?కు వెళ్లడం మొదలు పెట్టిన తర్వాత హిందీ, ఇంగ్లీషు వంటి భాషలు సైతం తమ సిలబస్‌లో భాగంగా నేర్చుకొంటారు. ఈ క్రమంలో కొందరు తాము నేర్చుకొన్న భాషల్లో రాయడం, చదవడం వరకు మాత్రమే పరిమితం అవుతారు. ఇంకొందరు వాటిలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాల్ని సంపాదించగలుగుతారు. ఇలా బహుళభాషాలు మాట్లాడగలిగే చిన్నారుల్లో, మెదడు చాలా చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తీ పెరుగుతుందంటున్నారు నిపుణులు. మరి, ఎక్కువ భాషలు నేర్చుకోవడం వల్ల చిన్నారులకు కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకు మల్టీటాస్కింగ్! : ఈ తరం చిన్నారులు ఎంతో చురుగ్గా ఉంటున్నారు. చిన్నవయసులోనే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొంటున్నారు. ఓ వైపు చదువుకొంటూనే, మరో వైపు తమకు నచ్చిన వ్యాపకాల్లో రాణిస్తున్నారు. అయితే, సాధారణ చిన్నారులతో పోలిస్తే, ఎక్కువ భాషలు నేర్చుకొన్న పిల్లలు మరింత చురుగ్గా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో మనం ఏ భాషలో ప్రశ్న సంధిస్తే తిరిగి అదే భాషలో సమాధానమివ్వగల సామర్థ్యం వారికి ఉంటుందట. ఒకే సమయంలో వేర్వేరు భాషల్లో మాట్లాడినప్పటికీ దానికి తగిన విధంగా వారు మారిపోగలరని పేర్కొంటున్నారు. దీన్నే ఇంగ్లిష్‌లో 'జగ్లింగ్ స్కిల్స్' (జీబస్త్రస్త్రశ్రీఅఅస్త్ర ంఎఱశ్రీశ్రీం) అని పిలుస్తారు. ఇలాంటి వారికి మల్టీ టాస్కింగ్ స్కిల్స్ ఎక్కువగా ఉంటాయట. అంతే కాదు, చిన్నారుల దృష్టిని మరల్చాలని ఇతరులు ప్రయత్నం చేసినప్పటికీ అది సఫలం కాదట. ఇలాంటి పిల్లలు భవిష్యత్తులో మల్టీ మారతారని తెలియజేస్తున్నారు. అంతేకాదు, వెంట వెంటనే విభిన్నమైన పనులు చేయడంలోనూ నేర్పరులుగా రాణిస్తారని వివరిస్తున్నారు. ఎక్కువ భాషలు నేర్చుకొన్న చిన్నారుల్లో ఒకే సమయంలో రెండు పనుల్ని చేయగలిగే సామర్థ్యం పెరుగుతుందని పలు అధ్యయనాల్లో తేలింది. మెదడు చురుగ్గా : భాషలు పనిచేయడానికి సంబంధం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎలాగంటే, ఒకటి కంటే ఎక్కువ భాషలు నేర్చుకొన్నప్పుడు వాటికి సంబంధించిన పదజాలమంతా బ్రెయిన్?లో నిక్షిప్తమై ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుందట. అంతేకాదు, ఏ భాషనైతే మాట్లాడు తున్నామో, దానికి సంబంధించిన పదజాలాన్ని మాత్రమే ఎంచుకొనేలా మెదడు వేగంగా స్పందిస్తుందని అంటున్నారు. ఇలా మెదడుకు చురుకుదనం అలవాటవుతుందట. దీనికి సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో ఒకే భాషపై పట్టున్న వారి కంటే రెండు కంటే ఎక్కువ భాషలు మాట్లాడగలిగే వారు చాలా చురుగ్గా ఉన్నట్లు కొన్ని పరిశోధనల్లో గుర్తించాత్రణ : పిల్లలకు సంతోషమొచ్చినా, కోపమొచ్చినా వారిని నియంత్రించడం కష్టం. కానీ, ఒకటి కంటే ఎక్కువ భాషలు తెలిసిన చిన్నారులు మాత్రం తమ భావోద్వేగాలను తామే నియంత్రించుకునే అవకాశం ఎక్కువగా ఎలాగంటే, ఎక్కువ భాషలు తెలిసిన పిల్లలు ఒక భాషలో మాట్లాడుతున్నప్పుడు దానికి సంబంధించిన పదాలను మాత్రమే చెందిన పదాలు రాకుండా జాగ్రత్త పడతారు. ఈ క్రమంలో ఎలాగైతే ఇతర భాషా పదాలు రాకుండా తమని తాము నియంత్రించుకొంటారో, అలాగే భావోద్వేగాల విషయంలోనూ ప్రవర్తిస్తారని పలు అధ్యయనాల్లో తేలింది. అలాగే వీరిలో ఏకాగ్రత కూడా ఎక్కువగా ఉంటుందట. ఎలాంటి కష్టమైన పనైనా సరే పూర్తి దృష్టి దాని పైనే పెట్టగలరట. అంతేకాదు, తాము అనుకొన్న దాన్ని సాధించాలనే దృఢ సంకల్పంతో ఉండడం బహు భాషా ప్రావీణ్యం ఉన్న చిన్నారుల నైజం. పైగా తాము చేసే పని వినూత్నంగా ఉండాలనీ అనుకుంటారట.

# మోయలేని రుణభారం నుంచి విముక్తి కావాలా? కుజగ్రహ పూజలో దాగిన రహస్యం ఇదే!





కుజుడు అంటే అంగారకుడు నవగ్రహాల్లో అతిపెద్ద గ్రహం. జ్యోతిష్య శాస్త్రవేత్తలు ఈ గ్రహాన్నే అరుణ గ్రహమని కూడా అంటారు. భరించలేని ఆర్థిక సమస్యలు, రుణబాధలు ఉన్నప్పుడు కుజునికి సంబంధించిన పరిహారాలు పాటించడం వల్ల రుణ విమోచనం కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. ఈ సందర్భంగా రుణ విమోచన కోసం కుజ గ్రహాన్ని ఏ విధంగా పూజించాలి? ఏ సమయంలో పూజించాలి తదితర వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**మోయలేని భారం – రుణ భారం**

ప్రస్తుత కాలంలో ఆదాయానికి ఖర్చులకు పొంతన ఉండటం లేదు. ఎంత కృషి చేసినా అవసరాలకు సరిపడా ధనం లభించక అప్పులు చేసే వారు కొందరైతే, ఆడంబరాలకు పోయి అప్పులు చేసే వారు మరికొందరు. ఏది ఏమైనా అప్పు చేసేటప్పుడు బాగానే ఉంటుంది కానీ తిరిగి చూసేసరికి వడ్డీ పెరిగిపోయి మోయలేని భారంగా మారుతుంది. ఈ సందర్భంగా అసలు ఋణం అంటే ఏమిటో చూద్దాం.

**ఇవి కూడా తీరని రుణాలే!**

సాధారణంగా అందరికీ ఉన్న సమస్య ఋణ బాధలు. కేవలం డబ్బు అప్పు సమస్య మాత్రమే కాదు శత్రువుల నుంచి భయం, అనారోగ్యం, ఎప్పుడు ఏదో ఒక మానసిక మైన సమస్యతో బాధపడటం, తరచుగా అవమానాలు ఎదుర్కోవడం, చేసిన కష్టానికి గుర్తింపు లేక పోవడం ఇవన్నీ కూడా ఋణ బాధల కిందకే వస్తాయి. ఈ బాధల నుంచి విముక్తి పొందడానికి శాస్త్ర సమ్మతమైన కొన్ని పరిష్కారాలు ఉన్నాయి. సంపూర్ణ విశ్వాసంతో, నమ్మకంతో ఈ పరిహారాలు పాటిస్తే రుణ ఈ బాధల నుంచి ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుంది. కుజ గ్రహంసాధారణంగా ఇటువంటి ఋణ బాధలు తొలగడానికి కుజ గ్రహ పూజలు చేయడం పరిపాటి. చాలామంది రుణ బాధలు తొలగడానికి కుజ గ్రహానికి అధిష్టాన దేవత అయిన సుబ్రమణ్య స్వామిని కూడా ఆరాధిస్తారు. అయితే కుజ గ్రహాన్నే ఎందుకు ఆరాధించాలి? వేరే గ్రహం పేరు ఎందుకు చెప్పరు. అంటే, కుజుడు మోక్ష కారకుడు. మోక్షానికి మార్గం చూపించేవాడు. మోక్షాన్ని సిద్ధింపజేసే వాడు కుజుడు. మనకు ఉన్న రుణ బాధల నుంచి ఉపశమనం పొందాలంటే కుజ గ్రహాన్ని, ఆ కుజునికి అధిష్టాన దేవత అయిన సుబ్రహ్మణ్య స్వామిని ప్రసన్నం చేసుకోవడం ముఖ్యం. అదెలాగో చూద్దాం.

సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన

సుబ్రహ్మణ్య స్వామి జ్ఞానానికి కారకుడు. జ్ఞానం పొందిన వారు అన్నిటి నుంచి విముక్తి మార్గం పొందుతాడు. సుబ్రహ్మణ్య స్వామిని మంగళవారం నాడు భక్తి గా పూజిస్తే అద్భుతమైన ఫలితం పొందవచ్చు.

**రుణ బాధలు పోగొట్టే మంగళవారం పూజ**

ఋణ బాధలు ఏవైనా కావచ్చు, ఈ సమస్యలతో బాధపడే వారు ప్రతి మంగళవారం రోజు ఉదయాన్నే తలస్నానం చేసి ఎరుపు రంగు వస్త్రాలు ధరించాలి. ఎరుపు రంగు కుంకుమ నుదుట బొట్టుగా ధరించాలి. సుబ్రమణ్య స్వామి చిత్రపటాన్ని గంధం కుంకుతో అలంకరించాలి. కేవలం ఎరుపు రంగు పుష్పాలతో సుబ్రమణ్య స్వామిని అలంకరించాలి. సుబ్రహ్మణ్యుడు షణ్ముఖుడు ఒకటే కనుక ఒక మట్టి ప్రమిదలో ఆరు వత్తులు విడివిడిగా వేసి ఆవరంగు వస్త్రాలు ధరించాలి. ఎరుపు రంగు నేతితో దీపాన్ని వెలిగించాలి. ధూపం వేయాలి.

**మంత్ర జపంతో సిద్ధించే అభీష్టం**

"ఓం శం శరవణభవ" అనే మూల మంత్రాన్ని 108 సార్లు పఠిస్తూ, పసుపు కలిపిన అక్షింతలతో స్వామిని అర్చించాలి. తరువాత "విమోచన అంగారక స్తోత్రం" పఠించాలి.

**ఈ నైవేద్యం ప్రీతికరం**

పూజ పూర్తయిన అనంతరం బెల్లం కానీ, స్వామికి ప్రీతికరమైన బెల్లం పాయసం కానీ నివేదించాలి. మంగళవారం నాడు సుబ్రహ్మణ్య స్వామికి బెల్లం పాయసం నివేదన చేసి ఆ ప్రసాదాన్ని భక్తిగా స్వీకరిస్తే త్వరగా ఫలితం దక్కుతుందని శాస్త్రం చెబుతోంది.

**ఆలయంలో ఇలా పూజ చేయాలి**

ఇంట్లో పూజ పూర్తయ్యాక సమీపంలోని నవగ్రహాలున్న ఆలయానికి వెళ్లి కుజ గ్రహానికి దానిమ్మ పండు రసంతో అభిషేకం జరిపించాలి. స్వామికి ఎరుపు రంగు వస్త్రం, ఎర్ర చందనం, ఎరుపు రంగు పువ్వులు సమర్పించాలి. నవగ్రహాలకు 9 ప్రదక్షిణాలు చేయాలి. ఈ విధంగా మంగళవారం రోజు మొదలు పెట్టి ఒక ఆరు రోజులు చేయాలి. తర్వాత ప్రతి మంగళవారం రోజు మటుకు ఇదే విధంగా తలస్నానం చేసి, సుబ్రహ్మణ్య స్వామికి పూజ చేసి గుడికి వెళ్లి నవగ్రహ ప్రదక్షిణాలు చేయాలి.

ఈ నియమాలు తప్పనిసరి

రుణ విమోచనం కోసం ఆచరించే ఈ అంగారక పూజలో భక్తి శ్రద్ధలతో పాటు మరికొన్ని నియమాలు కూడా పాటించాలి. పూజ పూర్తయ్యే వరకు ఉపవాసం ఉండాలి. మంగళవారం రోజు మాంసం తినకూడదు. మద్యం సేవించకూడదు. వీలైతే ఏక భుక్తం పాటిస్తే మంచిది. బ్రహ్మచర్యం తప్పనిసరి.


**సత్వర ఫలితాల కోసం ఇలా చేయాలి**

త్వరగా మంచి ఫలితం రావాలనుకునే వారు, వారి వీలును బట్టి 41 రోజుల పాటు మండల పూజ చేసుకోవచ్చు. అంటే 41 రోజుల పాటు సుబ్రహ్మణ్య స్వామిని, అంగారకుని శ్రద్ధగా పూజించాలి. సమయం కుదరని వారు, వీలు లేని వారు ప్రతి మంగళవారం చేసుకోవచ్చు. భక్తి శ్రద్ధలతో రంగు వస్త్రాలు ధరించాలి. ఎరుపు రంగు అంగారక పూజ, సుబ్రహ్మణ్య స్వామి పూజ ఆచరిస్తే చాలు ముందుగా ఆర్థిక పరిస్థితి చక్కబడటం మొదలవుతుంది. క్రమేణా రుణ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. అన్ని ఋణ బాధల నుంచి విముక్తి లభిస్తుంది. ఆదాయంలో కూడా పెరుగుదల ఉండే అవకాశం లభిస్తుంది.

**ఓం శ్రీ సుబ్రహ్మణ్య స్వామినే నమః ఓం అంగారక దేవాయ నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది ఎగా మీ వ్యక్తిగత విషయం.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట - మీరూ ఇలా ట్రై చేసి చూడండి!



ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? – మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. – ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్

ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.

ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను ె ు ం ు ు ర ం లో న ూ సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సర్పంచ్ చందావత్ రమేష్ బాబు

**ఇల్లందు న్యూస్ :-** తెలంగాణ రాష్ట్రం 99 రోజుల్లో ప్రణాళికలు భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామ సభలో భాగంగా మండలంలోని పట్టణ శివారు ప్రాంతమైన విజయలక్ష్మి నగర్లో గ్రామపంచాయతీ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో సర్పంచ్ చందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ వర్షాకాలం సన్నద్ధత మరియు ఘనవిర్థాల నిర్వహణ మరియు వాణెవీ 2026 న్యూ రూల్స్ ఇతర విషయాలపై చర్చించారు.

రాబోయే వర్షాకాలంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశు భ్రత ఎంతో అవసరమని తెలిపారు,తడి పొడి చెత్త లను నాలుగు భాగాలుగా విభజించడం జరిగిందని తడి వ్యర్థాలు వంటింటి వ్యర్థాలని,పొడి వ్యర్థాలనగ కాగితాలు, ప్లాస్టిక్, లోహాలు, గాజులు మొదలైనవని, సానిటరీ వ్యర్థాలుగా డైపర్ లు,శానిటైజర్ పాడ్స్, నాప్కిన్లు మొదలైనవని

ప్రత్యేక వ్యర్థాలనగ బల్బులు,

బ్యాటరీలు, మందులు మొదలైనవాటిని

ఇలా వేరు చేసే గ్రామపంచాయతీ చెత్త టాక్టర్ వచ్చినప్పుడు వారికి అందించాలని తెలిపారు, అదేవిధంగా చెత్త టాక్టర్లలోనే చెత్త వెయ్యాలని రోడ్డుపై ఎలాంటి చెత్త వేసిన గ్రామపంచాయతీ




వారు జరిమానా విధించే అవకాశం ఉందని ఆ విధంగా వ్యవహరించకుండా తప్పకుండా గ్రామపంచాయతీ టాక్టర్ లోని చెత్త వేసే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు, త్వరలో గ్రామపంచాయతీ మొక్కలు అందించ నున్నామని,వాటిని కూడా మీ ఇంటి పరిసరాల్లో నాటుకొని చెట్లను పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు, అదేవిధంగా కాచిన వడపోసిన నీరు త్రాగడం శ్రేయస్కరమని సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు .

గ్రామ సభకు విచ్చేసి తమ అమూల్యమైన సలహాలు,సూచనలు ఇచ్చి విజయవతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన ధన్యవాదాలుతెలిపారు.

ఈ గ్రామ సభలో ఉప సర్పంచ్, సెక్రటరీ సందీప్,మిషన్ భగీరథ ఏఈ, అంగన్వాడి సూపర్వైజర్ , వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, ఇతర అధికారులు,

సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ దంపతులకు ఘన సన్మానం






**ఇల్లందు న్యూస్ :-**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో యల్లందు యునైటెడ్ పాస్టర్స్ చర్చెస్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, దంపతులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమం పాస్టర్స్ కమిటీ నాయకుడు తిమోతి పాస్టర్ ఇల్లందు 12వ వార్డు కౌన్సిలర్ రంప రమ్య జాన్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దంపతులు ప్రజా సేవలో, ముఖ్యంగా ఇల్లందు పట్టణ అభివృద్ధికి చేస్తున్న విశేష కృషిని కొనియాడుతూ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

సన్మాన కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రైస్తవ మత పెద్దలు, సంఘ నాయకులు పాల్గొని చైర్‌పర్సన్ దంపతులకు అభినం దనలు తెలిపారు. పట్టణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలి యజే శారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ బాబురావు, ప్రసాద్, అశోక్, రమేష్ పాల్, పాల్ దినకరన్, జాన్సన్, సుధాకర్, వై యంసి, పీఫ్ సభ్యులు ఇతర సంఘ ప్రతినిధులు పాల్గొని చైర్‌పర్సన్ దంపతుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కమిటీ సభ్యులు, చర్చి ప్రతి నిధులు, సంఘ నాయకులు మరియు పలువురు విశ్వాసులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి చేతుల మీదుగా నృత్య పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**- జూన్ 14న ఇల్లందులో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు**

**ఇల్లందు న్యూస్ :-** కీర్తిశేషులు బాల, సాయి జ్ఞాపకార్థం వెంకట్ డ్యాన్స్ అకాడమీ (వీడీఏ), వీబీసీసీ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14న ఇల్లందులోని సీఈఆర్ క్లబ్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కళలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రతిభావంతులైన కళాకారులకు ఇటువంటి పోటీలు తమ ప్రతిభను ప్రదర్శించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తాయని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

నిర్వాహకులు కడారి వెంకటేష్ మాట్లాడుతూ జూన్ 14న ఉద యం 9 గంటల నుంచి పోటీలు ప్రారంభమవుతాయని తెలి పారు. వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ విభాగాల్లో జూనియర్, సీనియర్




కేటగిరీలతో పాటు సోలో, డ్యూయెట్ ప్రదర్శనలకు అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. ప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు నమోదైతేనే బహుమతులు ప్రదానం చేస్తామని, విజేతల ఎంపికలో న్యాయనిర్ణేతల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్ర ంతో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు, విజే తలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.తెలుగు రాష్ట్రాల నృత్య కళాకా రులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ డాన్స్ మాస్టర్లు శేఖర్, రాజేష్

తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరంగా అలసటగా అనిపిస్తుందా.. అయితే అందుకు కారణం ఇదే..




అలసట, జుట్టు రాలడం వంటి సమస్యలను చాలామంది సాధారణంగా ఒత్తిడి, నిద్రలేమి లేదా జీవనశైలి కారణాలుగా భావిస్తుంటారు. అయితే ఈ లక్షణాలు కొన్ని సందర్భాల్లో థైరాయిడ్ గ్రంథి పనితీరులో లోపాలకు కూడా సంకేతాలుగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో జీవక్రియలు, శక్తి ఉత్పత్తి, జుట్టు పెరుగుదల, మానసిక స్థితి వంటి అనేక కీలక ప్రక్రియలను నియంత్రించడంలో థైరాయిడ్ హార్మోన్లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ హార్మోన్లలో అసమతుల్యత ఏర్పడితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మన దేశంలో ముఖ్యంగా మహిళల్లో థైరాయిడ్ సమస్యలు అధికంగా కనిపిస్తున్నప్పటికీ, చాలా సందర్భాల్లో అవి నిర్ధారణ కాకుండానే మిగిలిపోతున్నాయి. థైరాయిడ్ వ్యాధులు నెమ్మదిగా అభివృద్ధి చెందడం వల్ల ప్రారంభ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. అందువల్ల ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షల్లో భాగంగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవడం మంచిది.

నిరంతర అలసట..థైరాయిడ్ సమస్యలకు సంబంధించిన ప్రధాన లక్షణాల్లో నిరంతర అలసట ఒకటి. రాత్రి ఎనిమిది గంటలకు పైగా నిద్రపోయినా రోజంతా నీరసంగా, శక్తిలేనట్టుగా అనిపిస్తే అది థైరాయిడ్ పనితీరులో లోపానికి సంకేతం అయి ఉంటుంది. ముఖ్యంగా హైపోథైరాయిడిజం ఉన్నప్పుడు శరీర జీవక్రియలు మందగించి శక్తి ఉత్పత్తి తగ్గిపోతుంది. ఫలితంగా అలసట, బద్ధకం ఎక్కువగా కనిపిస్తాయి. జుట్టు రాలడం లేదా జుట్టు పలచబడడం కూడా మరో ముఖ్యమైన హెచ్చరిక సంకేతం. సాధారణంగా ప్రతి ఒక్కరికీ కొంతమేర జుట్టు రాలడం సహజమే. అయితే జుట్టు అసాధారణంగా రాలడం, పొడిగా మారడం, పెళుసుగా తయారవడం వంటి మార్పులు కనిపిస్తే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవడం అవసరం. థైరాయిడ్ హార్మోన్లు జుట్టు పెరుగుదల చక్రాన్ని ప్రభావితం చేయడంతో ఈ మార్పులు చోటుచేసుకుంటాయి.

బరువు పెరగడం..ఆహారపు అలవాట్లలో పెద్దగా మార్పులు లేకపోయినా అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గిపోవడం కూడా థైరాయిడ్ సమస్యలకు సంకేతంగా ఉంటుంది. హైపోథైరాయిడిజం ఉన్నవారిలో జీవక్రియలు మందగించడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. మరోవైపు హైపర్‌థైరాయిడిజం ఉన్నవారిలో జీవక్రియలు వేగవంతమై బరువు తగ్గుతారు. చర్మం పొడిబారడం, గోర్లు బలహీనపడటం వంటి లక్షణాలు కూడా థైరాయిడ్ అసమతుల్యతతో సంబంధం కలిగి ఉంటాయి. శరీర కణాల పునరుత్పత్తి ప్రక్రియ మందగించడం వల్ల చర్మం తేమ కోల్పోయి పొడిబారుతుంది. అదే సమయంలో గోర్లు బలహీనంగా మారి సులభంగా విరిగే అవకాశం ఉంటుంది.

మానసిక స్థితిలో మార్పులు..మానసిక స్థితిలో మార్పులు, ఏకాగ్రత లోపం, జ్ఞాపకశక్తి మందగించడం లేదా నిరాశ వంటి లక్షణాలు కూడా థైరాయిడ్ సమస్యలతో ముడిపడి ఉంటాయి. థైరాయిడ్ హార్మోన్లు మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి. అందువల్ల చిరాకు, మూడ్ స్వింగ్స్, ఆలోచనల్లో మందగింపు వంటి సమస్యలు కనిపిస్తాయి. అలసట, జుట్టు రాలడం థైరాయిడ్ లోపాలకు సంబంధించిన తొలి సంకేతాల్లో ముఖ్యమైనవి. అయితే చాలా మంది వీటిని సాధారణ సమస్యలుగా తీసుకుని నిర్లక్ష్యం చేస్తారు. ఒక సాధారణ రక్త పరీక్ష ద్వారా థైరాయిడ్ పనితీరును అంచనా వేసి సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. ముందస్తు నిర్ధారణ ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

## గుండె లయ తప్పిందా.. పల్స్ ఫీల్డ్ అబ్లేషన్‌తో రక్ష




మన గుండె ప్రతి క్షణం లయబద్ధంగా పనిచేస్తుంది. సాధారణంగా ఆరోగ్యవంతుల్లో గుండె నిమిషానికి 60 నుంచి 100 సార్లు కొట్టుకుంటూ శరీరంలోని ప్రతి అవయవానికి రక్తాన్ని సరఫరా చేస్తుంది. ఈ ప్రక్రియ సజావుగా సాగడానికి గుండెలోని విద్యుత్ సంకేతాలు సమన్వయంతో పనిచేయాలి. అయితే ఈ లయ దెబ్బతింటే గుండె స్పందనలు అస్తవ్యస్తంగా మారతాయి. అలాంటి పరిస్థితుల్లో అత్యంత సాధారణంగా కనిపించే గుండె రిథమ్ వ్యాధినే 'ఏట్రియల్ ఫిబ్రిలేషన్' (ఎఎఫ్ లేదా ఎఫిబ్) అంటారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య మరింతగా పెరుగుతున్నది. ఒకప్పుడు అరుదుగా కనిపించిన ఈ వ్యాధి ఇప్పుడు భారతదేశంలో కూడా వేగంగా విస్తరిస్తున్నది.మధుమేహం, అధిక బరువు, రక్తపోటు, గుండెపోటు నేపథ్యం, నిద్రలో గురక సమస్యలు, జీవనశైలి మార్పులు వంటి అంశాలు ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. అయితే ఇది సాధారణ గుండె దడ మాత్రమే కాదు. అది స్ట్రోక్, గుండె వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే ప్రమాదం ఉంది. ఈ సమస్యను సమయానికి గుర్తించి, సరైన చికిత్స అందిస్తే పూర్తి స్థాయిలో రుగ్మతను అధిగమించవచ్చు. ఈ వ్యాధి నియంత్రణ కోసం ప్రస్తుతం 'పల్స్ ఫీల్డ్ అబ్లేషన్' అనే అత్యాధునిక చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అసలు ఈ గుండె లయ తప్పడానికి గల కారణాలేంటి? దాని వల్ల కలిగే అనర్థాలేంటి? ఈ సమస్యను గుర్తించే పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలు, 'పల్స్ ఫీల్డ్ అబ్లేషన్' చికిత్సా పద్ధతి పనితీరు, దానివల్ల రోగికి కలిగే ప్రయోజనాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.

ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అంటే..గుండె లయ తప్పడాన్నే వైద్య పరిభాషలో ఏట్రియల్ ఫిబ్రిలేషన్ అంటారు. గుండెలోని పై రెండు గదులను 'ఏట్రియా' అంటారు. సాధారణ పరిస్థితుల్లో ఇవి క్రమబద్ధంగా సంకోచించి రక్తాన్ని దిగువ గదులైన వెంట్రికల్స్‌కు పంపిస్తాయి. కానీ ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌లో ఈ గదులు వేగంగా, అసమానంగా కంపించడం ప్రారంభిస్తాయి. ఫలితంగా గుండె పంపింగ్ వ్యవస్థ సమన్వయం కోల్పోతుంది. దీనివల్ల రోగులకు గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, తల తిరుగుడు, ఛాతీలో అసౌకర్యం, వ్యాయామ సామర్థ్యం తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

# ఆటో ఇమ్యూన్ వ్యాధుల చికిత్సలో కొత్త అవకాశాలు.. సైంటిస్టుల అధ్యయనంలో ఆశ్చర్యకర ఫలితాలు..

ఆటో ఇమ్యూన్ వ్యాధుల చికిత్సలో కొత్త అవకాశాలకు దారితీసే పరిశోధన ఫలితాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఆటోఇమ్యూన్ వ్యాధులు అంటే శరీర రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకర కణాలపైనే దాడి చేసే పరిస్థితులు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలు వాపును తగ్గించడంలో సహాయపడుతున్నప్పటికీ, దీర్ఘకాలికంగా రోగనిరోధక సమతుల్యతను పునరుద్ధరించడంలో పరిమిత ఫలితాలే ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త తరహా ఔషధ అభ్యర్థి ఏటీజీ-207పై నిర్వహించిన ప్రీక్లినికల్ అధ్యయనాలు ఆశాజనక ఫలితాలను చూపించాయి. ఈ పరిశోధన వివరాలను యూరోపియన్ కాంగ్రెస్ ఆఫ్ రుమటాలజీ సదస్సులో పోస్టర్ రూపంలో ప్రదర్శించారు. ఏటీజీ-207 అనేది సిడి3, టీజీఎఫ్-బీటా లక్ష్యాలతో పనిచేసే ద్వంద్వ ఫ్యూజన్ ప్రోటీన్. దీన్ని రోగనిరోధక వ్యవస్థలో కీలక పాత్ర పోషించే టీ-కణాలపై ప్రత్యేకంగా ప్రభావం చూపేలా రూపొందించారు.ఏటీజీ-207 పనితీరు అద్భుతం..పరిశోధనలో ఏటీజీ-207 టీ-కణాల ఉపరితలంపై ఉండే టీ-సెల్ రిసెప్టర్ (టీసీఆర్) వ్యక్తీకరణను వేగంగా తగ్గించినట్లు గుర్తించారు. అలాగే రోగనిరోధక వ్యవస్థలో సమతుల్యతను కాపాడే రెగ్యులేటరీ టీ-కణాల (టిరెగ్స్) ఉత్పత్తిని ప్రోత్సహించినట్లు వెల్లడైంది. ఈ కణాలు శరీరం తన సొంత కణాలపై దాడి చేయకుండా నిరోధిం చడ ంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆరోగ్యవంతుల నుంచి, సిస్టమిక్ లూపస్ ఎరిథిమాటోసస్ (ఎస్ఎల్ఈ) రోగుల నుంచి సేకరించిన సిడి4 టీ-కణాలపై నిర్వహించిన పరీక్షల్లో ఏటీజీ-207 బలమైన రెగ్యులేటరీ టీ-కణాల ఉత్పత్తిని ప్రేరేపించినట్లు గుర్తించారు. ఎఫ్‌వోఎక్స్‌పీ3 అనే బయో మార్కర్ ఆధారంగా ఈ ప్రభావాన్ని అంచనా వేశారు. ప్రోటియోమిక్ విశ్లేషణల్లో ఏటీజీ-207 టీ-కణాల పనితీరును గణనీయంగా మార్చినట్లు తేలింది. ముఖ్యంగా టీ-కణాల సంకేత వ్యవస్థలు, రోగనిరోధక నియంత్రణకు సంబంధించిన మార్గాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. దీని వల్ల రోగనిరోధక వ్యవస్థలో దీర్ఘకాలిక సహనాన్ని (ఇమ్యూన్ టోలరెన్స్) పెంపొందించే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు.జంతు నమూనాల్లో విజయవంతం..జంతు నమూనాలపై నిర్వహించిన పరీక్షల్లో కూడా ఈ ఔషధం ప్రభావవంతంగా పనిచేసింది. మల్టిపుల్ స్క్లెరోసిస్‌కు నమూనాగా ఉపయోగించే ఎక్స్‌పెరిమెంటల్ ఆటోఇమ్యూన్ ఎన్సెఫాలోమైలిటిస్ మోడల్‌లో, అలాగే ఇన్‌ఫ్లమేటరీ బవెల్



డిసీజ్‌కు సంబంధించిన కొలైటిస్ మోడల్‌లో చికిత్సా ప్రయోజనాలు కనిపించాయి. ఇంకా ముఖ్యంగా ఏటీజీ-207 వాడినప్పుడు ఐఎల్-2, ఐఎల్-6, టీఎన్ఎఫ్-ఆల్ఫా, ఐఎఫ్ఎన్-గామా వంటి వాపును పెంచే సైటోకైన్ల ఉత్పత్తి చాలా తక్కువగా నమోదైంది. సాధారణంగా కొన్ని ఇమ్యూనోథెరపీ ఔషధాలు తీవ్రమైన సైటోకైన్ విడుదల ప్రతిచర్యలకు కారణమవుతాయి. అయితే ఏటీజీ-207లో ఈ ప్రమాదం తక్కువగా ఉండవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు.కొత్త తరహా విధానంగా..పరిశోధన ఫలితాల ప్రకారం, ఏటీజీ-207 రోగనిరోధక వ్యవస్థను సమతుల్యం చేసే కొత్త తరహా విధానంగా కనిపిస్తోంది. ఇది హానికరమైన టీ-కణాల చర్యలను అణిచివేస్తూనే, రక్షణాత్మక రెగ్యులేటరీ టీ-కణాల పెరుగుదలను ప్రోత్సహించడం ద్వారా ఆటోఇమ్యూన్, వాపు సంబంధిత వ్యాధుల చికిత్సలో భవిష్యత్తులో కీలక పాత్ర పోషించే అవకాశముందని పరిశోధకులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ ఫలితాలు ప్రీక్లినికల్ దశలో మాత్రమే లభించాయి. మానవులపై క్లినికల్ పరీక్షలు పూర్తి అయిన తర్వాతే ఈ ఔషధం భద్రత, ప్రభావంపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## ఉచిత శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**



**కుల్కచర్ల జూన్ 10 :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశాల మేరకు తేదీ 04.06.2026 గురువారం నాడు కుల్కచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మోటివేషన్ స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమానికి 60 మంది గిరిజన యువతి యువకులు పాల్గొనడం జరిగింది. వారిలో ఎంపికైన 15 మంది విద్యార్థులను వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదు నగరంలో నిర్వహించబోయే శిక్షణ కార్యక్రమానికి పంపించడం జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమానికి వెళ్లేందుకు ఆసక్తి ఉన్న గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు రాథోడ్ రాజేందర్, వినోద్ ను సాంప్రదించాలని వారు కోరారు పూర్తి వివరాల కోసం ఫోన్ : 8464006666 99592 93604 లను సంప్రదించగలరని కోరారు.


## " రాజ్యాంగ శిల్పి "అంబేద్కర్

**- మాజీ సర్పంచుల నేత రాజిరెడ్డి**



**దోమ జూన్ 10 :** దేశానికి సమానత్వం. స్వేచ్ఛ. సౌబ్ర?త్రృత్వం కలిగిన రాజ్యాంగాన్ని రాసి ఇచ్చిన రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ అని వికారాబాద్ జిల్లా మాజీ సర్పంచుల నేత దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి అన్నారు మంగళవారం దోమ మండల కేంద్రంలో ఈ నెల పదమూడో తేదీన పూడూర్ మండలం మాటుగూడెంలో ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సంఘాల నాయకులతో కలిసి గోడ పత్రిక విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకు దూరం చేసిన సమాజం తో పోరాడిన ప్రపంచస్థాయి విద్యా వేత్త విగ్రహా ఆవిష్కరణకు దోమ మండలం నుండి అత్యధికంగా వెళదామని అన్నారు ఈ కార్యక్రమం లో పరిగి నియోజకవర్గ అంబేద్కర్ సంగం నాయకులు మంచన పల్లి శ్రీనివాస్ రాములు ఆంజనేయులు డప్పు రమేష్ నర్సింలు బద్రి వెంకటయ ..విజయ్ కుమార్ రెడ్డి అంబేద్కర్ సంఘాల నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## ఎక్కువ సేపు కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసేవారు చేయాల్సిన వ్యాయామాలు ఇవి..?



ఎక్కువసేపు కంప్యూటర్ ముందు కూర్చొని పనిచేయడం వల్ల చాలామందిలో భుజాలు ముందుకు వంగిపోవడం, వెన్నెముకపై ఒత్తిడి పెరగడం, కోర్ కండరాలు బలహీనపడటం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. దీని ఫలితంగా నడుము బిగుసుకుపోవడం, మెడ నొప్పి, శరీర భంగిమలో మార్పులు ఏర్పడుతాయి. ఈ సమస్యలను తగ్గించడంలో మ్యాట్ పిలేట్స్ ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కోర్, వెన్ను, శరీరాన్ని స్థిరంగా ఉంచే కండరాలను బలోపేతం చేసి వెన్నెముక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వెన్నెముక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతోపాటు కండరాలను బలంగా చేసే మ్యాట్ పిలేట్స్ వ్యాయామాల గురించి నిపుణులు వివరిస్తున్నారు. పెల్విక్ కర్ల్..పెల్విక్ కర్ల్ అనే పిలేట్స్ వ్యాయామం పొత్తికడుపు, వెన్ను కండరాలను బలపరచడంలో సహాయపడుతుంది. కోర్ స్థిరత్వాన్ని పెంచి వెన్నెముకకు మద్దతు ఇస్తుంది. ఈ వ్యాయామాన్ని నెమ్మదిగా శ్వాస నియంత్రణతో చేయడం వల్ల మరింత ప్రయోజనం లభిస్తుంది. క్యాట్-కౌ స్ట్రెచ్ వెన్నెముక సౌలభ్యాన్ని పెంచి ఎక్కువసేపు కూర్చోవడం వల్ల గట్టిపడిన కండరాలను సడలిస్తుంది. వెన్నును వంపు చేయడం, తిరిగి సరిచేయడం ద్వారా కండరాలకు చలనం లభించి బిగుతు తగ్గుతుంది. చెస్ట్ లిఫ్ట్ వ్యాయామం కోర్ కండరాలను బలోపేతం చేస్తుంది. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఏర్పడే వంగిన భంగిమను సరిచేయడంలో ఇది ఉపయోగపడుతుంది. పూర్తి సిట్-అప్ చేయకుండా నియంత్రిత కదలికలతో చేయడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

స్విమ్మింగ్..స్విమ్మింగ్ అనే పిలేట్స్ వ్యాయామాన్ని పొట్టపై పడుకుని చేతులు, కాళ్లను ప్రత్యామ్నాయంగా కదిలించడం ద్వారా చేస్తారు. ఇది వెన్ను కండరాలను బలపరచి శరీర భంగిమను మెరుగుపరుస్తుంది. అలాగే వెన్నెముకకు మెరుగైన మద్దతును అందిస్తుంది. స్పైన్ స్ట్రెచ్ ఫార్వర్డ్ వ్యాయామం వెన్నెముక సౌలభ్యాన్ని పెంచుతుంది. కాళ్లను ముందుకు చాపి కూర్చుని నెమ్మదిగా ముందుకు వంగడం ద్వారా ఈ వ్యాయామం చేస్తారు. ఇది ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఏర్పడిన బిగుతును తగ్గించడంలో సహాయపడుతుంది. తరచూ నడుము బిగుసుకుపోవడం, భుజాలు ముందుకు వంగిపోవడం, మెడ నొప్పి, శరీరంలో గట్టితనం, కదలికలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కూర్చునే భంగిమ వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపుతోందని సూచిస్తాయి. ఈ సూచనలను పాటించాలి..ఈ సమస్యలను నివారించేందుకు ప్రతి 30 నుంచి 60 నిమిషాలకు ఒకసారి లేచి కదలడం, కంప్యూటర్ స్క్రీన్‌ను కళ్ల స్థాయిలో ఉంచడం, సరైన ఎత్తులో కుర్చీ ఉపయోగించడం, తరచూ స్ట్రెచింగ్ చేయడం, కూర్చునే సమయంలో కోర్ కండరాలను చురుకుగా ఉంచడం వంటి అలవాట్లు ఉపయోగపడతాయి. అయితే తీవ్రమైన వెన్ను గాయాలు, హెర్నియేటెడ్ డిస్క్ సమస్యలు లేదా ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నవారు ఈ వ్యాయామాలను ప్రారంభించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. క్రమం తప్పకుండా సరైన భంగిమతో పిలేట్స్ సాధన చేస్తే డెస్క్ స్లౌచ్‌ను తగ్గించి వెన్నెముక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

# సభ్యత్వ నమోదును విస్తృతంగా చేపట్టాలి

**- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**- ఎస్ఐఆర్ ప్రక్రియను క్రియాశీలకంగా పరిశీలించాలి**

**- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,**






**పరిగి జూన్ 10 :** బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు, మాజీమంత్రి, మంగళవారం పరిగి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ సమన్వయ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్, ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ.. కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తప్పుడు హామీలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని మాజీ మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు సమన్వయంతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈసారి డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలాన్ని చాటాలని ఆమె సూచించారు.

### - ఎస్ఐఆర్ ప్రక్రియను క్రియాశీలకంగా పరిశీలించాలి

ఎస్ఐ.ఆర్. ప్రక్రియలో కార్యకర్తలు పార్టీ నుండి నియమింపబడిన బిఎల్ఎ, లు క్రియాశీలకంగా వ్యవహరిస్తూ మ్యాపింగ్ లో ఇబ్బందులు లేకుండా చూడాలని ఓటర్ల జాబితా పరిశీలన పూర్తి పారదర్శకంగా జరిగేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఓటరు జాబితాలో తమ పేర్లను సరిచేసుకోవడం లేదా కొత్తగా నమోదు చేసుకోవడం చేయాలని మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇన్చార్జి ఎమ్మెస్ శ్రీనివాసరావు, సభ్యత్వ నమోదు సమన్వయకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**- ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు**

**- కాంగ్రెస్ నాయకుల చేతిలో కనుమరుగవుతున్న గుట్టలు**

**- లంచాల ముసుగులో సంబంధిత అధికారులు**




**పరిగి జూన్ 10 :** నిబంధనలకు విరుద్ధంగా జోరుగా మట్టితోవ్వకాలు, కనుమరుగవుతున్న గుట్టలు, ముడుపులు తీసుకుని చర్యలు తీసుకోవడం మరిచిన సంబంధిత అధికారులు, అధికార పార్టీ అండతో పరిగిలో రెచ్చి పోతున్న మట్టి మాఫియా, మట్టి తవ్వకాలు జరపాలంటే రెవెన్యూ, మైనింగ్, స్థానిక పంచాయతీ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలి. కానీ పరిగి, మండలంలో మాత్రం అధికార పార్టీ నాయకులు, ఎలాంటి అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా రాత్రి, పగలు తేడా లేకుండా దర్జాగా మట్టి తవ్వి ఇళ్ల స్థలాలు, లేఅవుట్లకు రోడ్ల నిర్మాణలకు మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకు ఒటున్నారు. సీలింగ్, లావణ పట్ట, భూములు ఉన్న అమాయక రైతులే లక్ష్యంగా వారిని మభ్యపెట్టి గుట్టలను తవ్వి మీ భూ ములను లెవెల్ చేసిస్తాం.. దానికి సంబంధించిన అనుమతులు సైతం మేమే తెచ్చుకుంటాము కాళీ మీరు సంతకం పెట్టి ఎవరైనా వచ్చి అడిగితే మేమే అనుమతులు తెచ్చి ఇచ్చాం అని చెప్తే సరిపోతుందని రైతులకు మాయమాటలు చెప్పి రైతుల పేరు పైన నామమాత్రమైన అనుమతులు తెచ్చుకోని సంబంధిత మండల అధికారులకు ముడుపులు ఇస్తూ విచ్చలవిడిగా మట్టి రవాణా చేస్తున్నారు. అధికారులు సైతం అక్రమంగా మట్టి తోవుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిజంగానే వారి నుండి లంచాలు తీసుకొని పట్టించుకో వడం లేదని ప్రజలు అనుమానం వ్యక్తపరుస్తున్నారు.

### - కనుమరుగవుతున్న బసిరెడ్డిపల్లి, గుట్టలు

పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని ఓ సర్వే నెంబర్ లో గల సుమారు 40 ఎకరాల గౌటను భూమిలో ఉన్న భారీ గుట్ట మొత్తం మాయం చేస్తున్నారు. అధికార పార్టీ నాయ కులతో కుమ్మక్కైన రోడ్డు కాంట్రాక్టర్లు ఇతర అక్రమార్కులు, గ్రామపంచాయతీ నుండి మొదలు పెడితే మండల అధికారి, జిల్లా మైనింగ్ అధికారుల వరకు ఎలాంటి అనుమతులు లేకుం డా మట్టి తరలిస్తూన్నారు. కొందరు అధికారులు అడిగినప్పుడల్లా చేతులు తడుపుతూ.. గుట్ట మొత్తం తొవ్వేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా జెసిబిలు, భారీ టిప్పర్లతో ఎర్ర మట్టి తరలిస్తున్నారు. భారీ గుట్టలను సైతం నేలమట్టం చేస్తున్నారు. రోడ్డు, తో పాటు లే అవుట్స్, ఇళ్ళ, నిర్మాణాలకు తరలిస్తూ భారీగా కాసులు దండుకుంటున్నారు. ఈ అక్రమ మట్టి తరలి ంపుపై మండల తహసిల్దార్, ను అడిగితే రోడ్లకు కొట్టుకుం టు న్నారు. వారి దగ్గర అన్ని అనుమతులు ఉన్నాయని చెప్తున్నారు.

### - రావులపల్లి, లో తొవ్వారు వదిలేశారు.

పరిగి మండలం రావులపల్లి, గ్రామానికి చెందిన కొందరు నిరుపేద రైతులకు అసైన్ భూమి ఉంది. ఆ భూమి భారీ గుట్టపై ఉండడంతో ఇటీవల మొదలైన పరిగి టు షాద్నగర్ రోడ్డు విస్తీర్ణ పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు లెవెల్ చేసేందుకు మీ భూములు, లేవల్, చేసిస్తాం గ్రామానికి కొన్ని హామీలు ఇచ్చి రావులపల్లి, రైతులకు మాయమాటలు చెప్పి సగానికి సగం గుట్టను మాయం చేశారు. సగం గుట్ట మట్టితోవ్వకున్నారు. కానీ గ్రామంలో ఒప్పుకున్న పనులు ఏ ఒక్కటి కూడా చేయకపోవడంతో గ్రామస్తులు రైతులు, మట్టి తవ్వాకాలపై తిరగబడ్డారు. దీంతో ఆ గ్రామానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా అటు నుండి మఖం మార్చారు. దీంతో రైతులు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మాయమాటలు చెప్పి మట్టితోవ్వకున్న తర్వాత ఆ భూమిని చదును చేయరా అంటూ మండిపడుతున్నారు. ఈ విషయన్ని అధికారులకు చెప్పగా మీరు మీరు ఏం మాట్లాడుకున్నారో దీంట్లో మాకు ఎలాంటి సంబంధం లేదన్నట్టు మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు కరెక్ట్ అంటూ రైతులు ఆరోపిస్తున్నారు.

### - మాదారం రంగాపూర్ గుట్టలు మాయం

పరిగి మండలం మాదారం రంగాపూర్ గుట్టలో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. కొందరు అధికార పార్టీ నాయకులు, పార్టీ పేరు చెప్పుకొని గుట్టలను విచ్చల విడిగా తవ్వి రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ఇతరితర అవసరాలను బట్టి మట్టి తరలిస్తున్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాలపై ప్రతి రోజు ఎదో ఒక్క పత్రికల్లో కథనాలు వస్తున్నప్పటికీ చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ, మైనింగ్, అధికారులు, వారి ఇచ్చిన ముడుపులు తీసుకుని చూసి చూడనట్టు వ్యవహరించడంతో అక్రమార్కులు మట్టి తవ్వకలతో మరింత రెచ్చిపోతున్నారు. మాటలకే పరిమితమవుతున్న జిల్లా అధికారుల ప్రసంగాలు, అక్రమ మైనింగుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని చెప్తున్నారే తప్ప ఇప్పటివరకు పరిగిలో ఏ ఒక్కరిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిధుల మంజూరు హర్షణీయం

**- భూసేకరణ పూర్తి చేసి పనులు త్వరగా ప్రారంభించాలి..**

**- ఏఐఎస్ఎఫ్**

**రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్**



**చౌదరి గూడ జూన్ 10 :** దశాబ్దాలుగా మన ప్రాంత రైతాంగం కంటున్న లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తూ, భూసేకరణ కొరకు ఏకంగా రూ. 587 కోట్లు మంజూరు చేయించిన షాద్‌నగర్ నియో జకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మన ప్రియతమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రిజర్వేర్ సాధన చేసి చూపించారు. అని అఖిల భారత విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ కొనియాడారు. ఈ చారిత్రాత్మక విజ యం సాధించినందుకు శంకరన్నకు అఖిల భారత విద్యార్థి సమైక్య తరపున హృదయపూర్వక విప్లవ వందనాలు తెలియ ఎజేశారు. మాట ఇస్తే తప్పని శంకర్, గత పదేళ్ల కాలంలో ఎంతో మంది సీనియర్ నాయకుల వల్ల కాని పనిని, కొత్తగా ఎమ్మెల్యేగా అడుగుపెట్టినప్పటికీ శంకర్, తన పట్టుదలతో సాధించి చూపించారని ఆకాష్ నాయక్ ఇక్కడ సంతోషం వ్యక్తం చేశారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అత్యంత కీలకమైన, చిట్టచివరి ప్రాజెక్టు అయిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ప్రభుత్వాన్ని పట్టుబట్టి ఒప్పించి రూ. 587 కోట్లు సాధించడం శంకర్, అకుంఠిత దీక్షకు నిదర్శనమన్నారు. రైతుల పక్షపాతి నియోజకవర్గ ప్రజల మీద, రైతుల మీద ఉన్న ప్రేమతోనే శంకర్, ఈ అద్భుతాన్ని సృష్టించారని, ఈ నిధుల వల్ల ఇక్కడి గిరిజన తండాల వలసల కన్నీళ్లకు త్వరలోనే ముగింపు పడబోతుందని హర్షం వ్యక్తం చేశారు.

### - రైతులకు ఇబ్బంది లేకుండా పనులు జరగాలి:

శంకర్, తన అమోఘమైన కృషితో నిధులైతే సాధించి తెచ్చారని, ఇకనైనా అధికారులు స్పందించి.. అక్కడ ఉన్నటువంటి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, పారదర్శకంగా భూసేకరణ పూర్తి చేసి యుద్ధప్రాతిపదికన రిజర్వాయర్ నిర్మాణ పనులను ప్రారం భించాలని ఆకాష్ నాయక్ కోరారు. షాద్‌నగర్ రైతాంగ శ్రేయస్సు కోసం, రిజర్వాయర్ నిర్మాణంలో భాగస్వామ్యమవుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తీసుకునే ప్రతి ప్రజాపక్ష నిర్ణయానికి అఖిల భారత విద్యార్థి సమైక్య ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
బుధవారం,
జూన్ 10, 2026



# విలేకరిపై హర్మన్‌ప్రీత్ కౌర్ తీవ్ర ఆగ్రహం




జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి ముందు జరిగిన ప్రెస్ మీట్‌లో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. "ఇది మీకు చివరి ప్రపంచకప్ అవుతుందా" అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు.. "నేను తప్పుకోవాలని మీరు కోరుకుంటున్నారా" అంటూ ఎదురు ప్రశ్న వేశారు. 2025 వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత్, ఈ టోర్నీలోనూ అంచనాలతో బరిలోకి దిగుతోందని, ఒత్తిడిని అధిగమించి రాణిస్తామని హర్మన్ ధీమా వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజుల్లో మహిళల టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా ఈ టోర్నీ జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే ఈ టోర్నీలో పాల్గొనే 12 జట్లు అక్కడికి చేరుకుని.. సన్నాహకాలు ప్రారంభించాయి. హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా సైతం ముమ్మర సాధన చేస్తోంది. అయితే టోర్నీ ప్రారంభానికి ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్.. ఓ దశలో ఆగ్రహానికి గురయ్యారు. విలేకరి వేసిన ప్రశ్నకు ఆమె ఎదురు ప్రశ్న వేశారు. ఈ ప్రెస్ మీట్‌లో ఓ విలేకరి.. "ఈ టీ20 ప్రపంచకప్ మీకు చివరిది అవుతుందా" అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్న హర్మన్‌కు కోపం తెప్పించింది. వెంటనే ఆమె.. "నేను తప్పుకోవాలని మీరు కోరుకుంటున్నారా" అని ఎదురు ప్రశ్న వేశారు. దీనికి సదరు విలేకరి బదులిస్తూ.. "మీ భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకునేందుకే ఈ ప్రశ్న అడిగా. టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకునేందుకు టైమ్ కాలేదని మీరు భావిస్తున్నందుకు సంతోషిస్తున్నా" అని అన్నారు. అయినా.. హర్మన్ ప్రీత్ కౌర్ కోపం మాత్రం తగ్గలేదు. "మరి అలాంటప్పుడు ఈ ప్రశ్న ఎందుకు అడుగుతున్నారు" అని మరోసారి ఎదురు ప్రశ్న వేశారు.కాగా మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత్ విజేతగా నిలిచింది. భారత్ వేదికగా జరిగిన ఈ టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచింది. దీంతో ఈ టోర్నీలోనూ భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కూడా హర్మన్ మాట్లాడారు. "వన్డే ప్రపంచకప్ తర్వాత మాపై సహజంగానే అంచనాలు వస్తాయి. ఒక రకంగా మహిళల క్రికెట్‌కు ఇది సానుకూల అంశం. వ్యక్తిగతంగా నేను బయటి నుంచి వచ్చే ఒత్తిడి గురించి ఆలోచించకుండా.. ఉండేందుకే ప్రయత్నిస్తా. ప్రస్తుతం ఏం చేయాలనేదానపైనే నా ఫోకస్ ఉంటుంది" అని హర్మన్ ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించారు. ఈ టోర్నీలో పాల్గొనే మొత్తం 12 జట్లను రెండు గ్రూప్‌లు విభజించి మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. గ్రూప్-1లో భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నెదర్లాండ్స్. గ్రూప్-2లో ఇంగ్లండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ జట్లు ఉన్నాయి.

# టీమ్ఇండియా నుంచి సిరాజ్‌ను తప్పించిన బీసీసీఐ




టీమ్ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ విషయంలో బీసీసీఐ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనల్లో టీ20 జట్టుకు ఇటీవల సిరాజ్‌ను ఎంపిక చేసింది. అయితే తాజాగా ఆ సిరీస్‌ల నుంచి సిరాజ్‌ను తప్పించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా అతడికి విశ్రాంతి కల్పించింది. అలాగే ఈ సిరీస్‌ల్లో అతడి స్థానాన్ని ప్రసిద్ధ్ కృష్ణతో భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. ఆ మేరకు అధికారికంగా ఓ ప్రకటన చేసింది. 'బీసీసీఐ వైద్య బృందం, టీమ్ యాజమాన్యం మధ్య జరిగిన చర్చల అనంతరం 'వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్'లో భాగంగా సిరాజ్‌కు కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. సుదీర్ఘమైన అంతర్జాతీయ సీజన్‌కు ముందు అతను పూర్తిగా కోలుకునేలా చూసేందుకు, ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నారు' అని బీసీసీఐ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. తాజాగా అఫ్గాన్‌తో ముగిసిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో సిరాజ్ ప్రదర్శన పేలవంగా ఉంది. ఈ టెస్టులో అతడు తొలి ఇన్నింగ్స్‌లో 9 ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసి 1 వికెట్ పడగొట్టాడు. కాగా, రీసెంట్‌గా జరిగిన టీజీ 20 క్రికెట్ లీగ్ వేలంలో మహ్మద్ సిరాజ్ భారీ ధర దక్కించుకున్నాడు. అతడిని వేలంలో రూ.14 లక్షలకు వరంగల్ వారియర్స్ కొనుగోలు చేసింది. ఈ వేలంలో అతడిది మూడో అత్యధిక ధర కావడం విశేషం. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లకు భారత జట్టు : శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ

# సెంచరీతో మెరిసిన రుతురాజ్ గైక్వాడ్




శ్రీలంక వేదికగా జరుగుతున్న ట్రై నేషనల్ ఏ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ సెంచరీతో మెరిశాడు. ఐపీఎల్‌లో విధ్వంసం సృష్టించి నేషనల్ టీమ్‌లో సెలెక్ట్ అయిన వైభవ్ సూర్యవంశీ కేవలం 14 పరుగులకే అవుట్ కాగా.. రుతురాజ్ గైక్వాడ్ 101 పరుగులు చేశాడు. కెప్టెన్ తిలక్ వర్మ 60 పరుగులు చేయడంతో భారత్ - ఏ జట్టు 50 ఓవర్లలో 277/6 పరుగులు చేసింది. శ్రీలంక - ఏ విజయం సాధించాలంటే 278 పరుగులు చేయాల్సి ఉంది.ట్రై నేషనల్ ఏ సిరీస్‌లో ఐపీఎల్ విధ్వంసకర బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ నిరాశ పరిచాడు. ఐపీఎల్‌లో తన బ్యాట్‌తో విధ్వంసం సృష్టించిన ఈ 15 ఏళ్ల బుల్లి డైనమైట్ ఇంటర్నేషనల్‌లో తడబడ్డాడు. శ్రీలంక - ఏతో జరిగిన మ్యాచ్‌లో మూడు బౌండరీలు బాది 14 పరుగులకే పెవిలియన్ బాట పట్టాడు. రుతురాజ్ గైక్వాడ్ మాత్రం తన క్లాస్ ఇన్నింగ్స్‌తో సెంచరీ బాదాడు. శ్రీలంకలోని దంబుల్లా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇండియా - ఏ కెప్టెన్ తిలక్ వర్మ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఐపీఎల్‌లో రాణించిన వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, ప్రియాన్ష్ ఆర్య, ఆయుష్ బదోని ఉన్న యువ జట్టుపై భారీ అంచనాలే ఉన్నాయి. ప్రభ్‌సిమ్రాన్ సింగ్ - వైభవ్ సూర్యవంశీ ఓపెనర్లుగా వచ్చిన ఈ మ్యాచ్‌లో భారత్ ఆరంభంలోనే వికెట్ కోల్పోయింది. నాలుగో ఓవర్‌లో ఐపీఎల్ సంచలనం వైభవ్ సూర్యవంశీ 12 బంతుల్లో 14 పరుగులు చేసి వికెట్ కోల్పోయాడు. ఆ వెంటనే 11 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ పెవిలియన్ బాట పట్టాడు. దాంతో భారత్ 16 పరుగులకే ఓపెనర్లు ఇద్దర్నీ కోల్పోయింది. ప్రియాన్ష్ ఆర్య - రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. 32 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 32 పరుగులు చేసిన ప్రియాన్ష్ రనౌట్ అయ్యాడు. దాంతో భారత్ 69 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయింది. మిడిలార్డర్‌లో వచ్చిన కెప్టెన్ తిలక్ వర్మ - రుతురాజ్ గైక్వాడ్ మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్‌కు ఏకంగా 150 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలోనే రుతురాజ్ గైక్వాడ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 114 బంతులు ఆడిన గైక్వాడ్ ఆరు ఫోర్లు, మూడు సిక్సర్లతో 101 పరుగులు చేసి అవుటయ్యాడు. ఆ వెంటనే 97 బంతుల్లో 60 పరుగులు చేసి తిలక్ వర్మ కూడా వికెట్ కోల్పోయాడు. ఆఖర్లో ఆయుష్ బదోనీ 18 బంతుల్లో 24, సూర్యాన్ష్ షెడ్జే 14 బంతుల్లో 26 పరుగులు చేయడంతో భారత్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది. శ్రీలంక బౌలర్లలో మొహమ్మద్ షిరాజ్ రెండు వికెట్లు పడగొట్టగా, చమీకా కరుణ రత్నే ఒకటి, గరుక సంకేత ఒకటి, వాంజ సహాన్ ఒక వికెట్ తీసుకున్నారు.



# సన్‌రైజర్స్‌లు కొత్త హెడ్ కోచ్!!

ఐపీఎల్ 2027 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ కోసం కొత్త హెడ్ కోచ్‌ను నియమించాలనే ఆలోచనలో కావ్య మారన్ ఉందని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత హెడ్ కోచ్ డానియల్ వెటోరి పనితీరు పట్ల సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తదుపరి సీజన్ ప్రారంభానికి ముందే డానియల్ మెటోరిపై వేటు వేసి కొత్త హెడ్ కోచ్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అనుభవజ్ఞుడైన భారతీయ కోచ్‌తో చర్చలు జరుపుతోందని, ఈ వ్యవహారంపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని జట్టుకు చెందిన ఓ అధికారి మీడియాకు తెలిపారు.ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు బ్రియాన్ లారా స్థానంలో డానియల్ వెటోరి సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణ, ప్యాట్ కమిన్స్ అద్భుతమైన సారథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ సీజన్ ఫైనల్ చేరింది. కానీ తుది పోరులో కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో ఓడి టైటిల్‌ను చేజార్చుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చింది. ప్లే ఆఫ్స్ చేరకుండా ఆరో స్థానంలో నిలిచింది. తాజా సీజన్‌లో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్..

# మరోసారి వివాదాల్లో బెన్ స్టోక్స్



ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మరోసారి వివాదాల్లో చిక్కుకున్నాడు. ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించి అర్ధరాత్రి నైట్‌క్లబ్‌కు వెళ్లాడు. అంతేకాకుండా నడిరోడుపై ఓ వ్యక్తితో గొడవపడ్డాడు. ఇది ఘర్షణకు దారి తీసింది. ఒకరినొకరు దాడి చేసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఇది ఈబీసీ దృష్టిలో పడింది. దీంతో అతడిపై బోర్డు చర్యలు తీసుకునే అవకాశం ఉంది. న్యూజిలాండ్ జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్‌లో ఇరుజట్లు 3 టెస్టులు ఆడాల్సి ఉంది. ఇందులో భాగంగా రీసెంట్‌గా లార్డ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇంగ్లాండ్ విజయం సాధించింది. అయితే ఈ సిరీస్ నేపథ్యంలో ఆటగాళ్లు లేట్ నైట్ సమయాల్లో బయటకు వెళ్లడాన్ని నిషేధించింది. కానీ కెప్టెన్ స్టోక్స్‌తో సహా బౌలర్ గస్ అట్కిసన్ గత ఆదివారం నిబంధనలు ఉల్లంఘించి లండన్‌లోని ఓ నైట్‌క్లబ్‌కు వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున తిరిగి వస్తుండగా ఈ ఇద్దరు క్రికెటర్లు సారాసెన్స్ అకాడమీకి చెందిన రగ్బీ

## పాక్‌లో తుపాకుల మధ్య ఆడాం..

# భారత్‌లో ఆడలేమా..?

**- బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ లిటన్ దాస్**



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ బహిష్కరించడం పూర్తిగా బోర్డు పెద్దల నిర్ణయమేనని బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ లిటన్ దాస్ స్పష్టం చేశాడు. ఇందులో ఆటగాళ్ల పాత్ర ఏ మాత్రం లేదని చెప్పాడు. అధికారులను ఎంత కన్విన్స్ చేసినా వినలేదని తెలిపాడు.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026ను బంగ్లాదేశ్ బహిష్కరించిన సంగతి తెలిసిందే. భద్రతాపరమైన కారణాలను సాకుగా చూపుతూ ఈ నిర్ణయం తీసుకుంది. ఐసీసీ ఎంత సర్ది చెప్పడానికి ప్రయత్నించినా.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మొండి పట్టును వీడలేదు. పాక్ క్రికెట్ బోర్డును చూసుకొని భారత్‌తో కయ్యానికి దిగింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యవహారంపై స్పందించిన లిటన్ దాస్.. ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. భారత్‌లో భద్రత లేదని చెప్పడం సరైన కారణం కాదని అభిప్రాయపడ్డాడు. పాకిస్థాన్‌లో తాము తుపాకుల మధ్య మ్యాచ్‌లు ఆడిన రోజులు ఉన్నాయని గుర్తు చేసుకున్నాడు.'బోర్డు పెద్దలు మాకు భారత్‌లో భద్రత లేదని చెప్పారు. అప్పుడు మేం వారితో మేమంతా పాకిస్థాన్‌లో తుపాకుల మధ్య ఆడాం కదా ఇంతకన్నా ప్రమాదకరమైన పరిస్థితులు ఇంకేముంటాయి. పాకిస్థాన్‌లో ఆడినప్పుడు భారత్‌లో ఎందుకు ఆడలేం అని అధికారులను మేం నిలదీసాం.'అని లిటన్ దాస్ చెప్పుకొచ్చాడు.అయితే ఇదే వ్యవహారంపై లిటన్ దాస్ గతంలో భిన్నమైన వ్యాఖ్యలు చేశాడు. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ.. 'మేం ప్రపంచకప్ ఆడుతామని మీరు అనుకుంటున్నారా నాకు, నా జట్టుకు క్లారిటీ లేదు. నేనైతే సమాధానం చెప్పను. మీరు ఏం ప్రశ్న అడగాలనుకుంటున్నారో నాకు తెలుసు. దానికి సమాధానం చెప్పడం నాకు సురక్షితం కాదు'అని అన్నాడు. ఆటగాళ్లు, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సంయుక్తంగా టీ20 ప్రపంచకప్ ఆడకూడదని నిర్ణయించుకున్నాయని ఆ దేశ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ అప్పట్లో మీడియాకు తెలిపారు. తాజాగా ఈ వాదనను లిటన్ దాస్ తోసిపుచ్చాడు. ఇది ఏకాభిప్రాయంతో తీసుకున్న నిర్ణయం కాదన్నాడు. ఆటగాళ్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదని వాపోయాడు.ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను ఐపీఎల్ నుంచి తొలగించడంతో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రతీకార చర్యకు దిగింది. తమ టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని కోరింది. ఈ విజ్ఞప్తిని ఐసీసీ తోసిపుచ్చింది. ఇదే అవకాశంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డును రెచ్చగొట్టింది. చివరకు ఐసీసీ అంగీకరించకపోవడంతో టోర్నీ నుంచి తప్పుకుంది. దాంతో ఐసీసీ.. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్‌కు ప్రపంచకప్ ఆడే అవకాశం కల్పించింది.

# అవకాశం ఇప్పించాలని క్రిస్ గేల్ నన్ను బతిమాలాడాడు

**- ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ సంచలన వ్యాఖ్యలు**



వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ తన సాయం కోరాడని ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ తెలిపారు. ఐపీఎల్ 2011 వేలంలో క్రిస్ గేల్ అన్ సోల్డ్ కావడంతో.. అవకాశం ఇప్పించాలని తనను బతిమాలాడని లలిత్ మోదీ గుర్తు చేసుకున్నారు. తనకు చాలా అప్పులు ఉన్నాయని, వాటిని తీర్చాలంటే ఐపీఎల్ ఆడటమే తన ముందున్న ఏకైక మార్గమని గేల్ రిక్వెస్ట్ చేశాడని లలిత్ మోదీ చెప్పుకొచ్చారు.ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్‌కు చెందిన 'ది ఓవర్‌లాప్ క్రికెట్'షోలో లలిత్ మోదీ ఈ విషయాలను పంచుకున్నారు. 'అది 2011 నాటి మాట. నాకింకా గుర్తుంది. నేను అప్పుడే ఐపీఎల్ నుంచి బయటకు వచ్చి లండన్‌లో సెటిల్ అవుతున్నాను. నాకు మంచి ఫ్రెండ్ అయిన క్రిస్ గేల్‌ను ఐపీఎల్ 2011 వేలంలో ఏ జట్టు కొనుగోలు చేయలేదు. అప్పుడు అతని నుంచి నాకు ఫోన్ కాల్ వచ్చింది. 'వేలంలో నన్ను ఎవరూ కొనుగోలు చేయలేదు'అని గేల్ నాతో అన్నాడు. అయితే గేల్ అప్పటి వరకు సరిగ్గా రాణించలేదు. ఐపీఎల్ అంటేనే అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం. అంతకుముందు అతను కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు. ఆ జట్టు తరపున అతను సరిగ్గా ఆడలేదు. ఈ లీగ్‌లో అతను కొంచెం బద్ధకించాడు. అప్పుడు గేల్ నాతో.. 'నాకు చాలా అప్పులు ఉన్నాయి, నా బిల్లులు చెల్లించుకోవడానికి నాకు ఈ అవకాశం చాలా అవసరం' అని రిక్వెస్ట్ చేశాడు.ఆ తర్వాత నేను ఒకరిద్దరికి ఫోన్లు చేశాను. అందరూ క్రిస్ గేల్‌ను వద్దన్నారు. దాంతో నేను మా రోడ్డుకు అవతలివైపు ఉన్న విజయ్ మాల్యా ఇంటికి వెళ్లాను. విజయ్.. క్రిస్ గేల్‌కు ఒక అవకాశం ఇవ్వమని చెప్పాను. దానికి ఆయన.. 'నా దగ్గర ఒక స్థానం ఖాళీగా ఉంది. కానీ అతను బాగా రాణిస్తేనే నేను డబ్బులు చెల్లిస్తాను' అని అన్నాడు.'అని లలిత్ మోదీ చెప్పుకొచ్చారు.ఆ సీజన్‌లో ఆస్ట్రేలియా-డచ్ క్రికెటర్ డిర్క్ నన్నెస్ స్థానంలో ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్‌గా ఆర్‌సీబీలోకి వచ్చిన క్రిస్ గేల్ విధ్వసంకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. 12 ఇన్నింగ్స్‌ల్లో 67.55 సగటు, 183.13 స్ట్రైక్‌రేట్‌తో 608 పరుగులు చేశాడు. రెండు శతకాలు నమోదు చేసిన గేల్.. తన పాత ఫ్రాంచైజీ కేకేఆర్‌పై 55 బంతుల్లో 102 నాటౌట్ అజేయ శతకంతో చెలరేగాడు. జట్టులో ప్రధాన ఆటగాడిగా మారిపోయిన గేల్.. 2013లో అత్యధిక వ్యక్తిగ స్కోర్ 175 నాటౌట్ నమోదు చేశాడు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఫ్రాంచైజీ లీగ్‌ల్లో మొత్తం 35 టీమ్స్ తరపున బరిలోకి దిగి 14562 పరుగులు చేశాడు. ఇందులో 22 శతకాలతో పాటు 88 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో కేకేఆర్, ఆర్‌సీబీతో పాటు పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించిన గేల్.. 142 మ్యాచ్‌ల్లో 148.96 స్ట్రైక్‌రేట్‌తో 4965 పరుగులు చేశాడు.

# వివాదాస్పద సన్నివేశాలు తొలగించాం
## పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబు వెల్లడి

'పెద్ది'లో వివాదాస్పదమైన సన్నివేశాలను తొలగించినట్లు దర్శకుడు బుచ్చిబాబు వెల్లడించారు. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ ఇందులోని కొన్ని సన్నివేశాలపై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల క్షమాపణలు చెప్పిన బుచ్చిబాబు ఆయా సన్నివేశాలను తొలగిస్తామని చెప్పారు. వాటిని తొలగించినట్లు తాజాగా తెలిపారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీనిపై వివరణ ఇచ్చారు. 'చాలా మంది ఇలాంటి మంచి కథలో జాన్వీ కపూర్ ట్రాక్‌ను తప్పుగా అర్థం చేసుకున్నారు. సినిమాకు ఆ పాత్ర అనవసరమని కామెంట్ చేశారు. నా గత సినిమాతో (ఉప్పెన) పోలిస్తే 'పెద్ది' కథను నేను పూర్తి భిన్నంగా రాసుకున్నా. కొండల ప్రాంతంలో మారుమూల గ్రామం నుంచి వచ్చిన వ్యక్తి పెద్ది. మొదట అతడిలో మొరటుతనాన్ని చూపించి.. సినిమా చివరిలో దాన్ని సరిదిద్దాలని భావించాను. అతడు పెరిగిన వాతావరణం వల్ల అలా ఉన్నాడని.. అతడు మారడానికి అమ్మాయి ప్రేమ కూడా ఓ కారణం కావాలని ఆమె పాత్రను రాశాను. అయితే, స్క్రీన్‌ప్లేలో కొన్ని సన్నివేశాలు అపార్థానికి దారితీశాయి. దీంతో అందరూ ఆ పాత్రను తప్పుగా అర్థం చేసుకున్నారు. విడుదల అనంతరం




వచ్చిన విమర్శలను మేం పరిగణనలోకి తీసుకున్నాం. ఆ సన్నివేశాలను గుర్తించి సినిమా నుంచి తొలగించాం అని బుచ్చిబాబు వివరించారు. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో పెద్దిగా రామ్ చరణ్ తన నటనతో మెప్పించారు. ఆయనకు జోడీగా జాన్వీకపూర్ అచ్చియమ్మ పాత్రలో కనిపించారు. ఆమె పాత్రను గ్లామర్‌కే పరిమితం చేశారని పరిచయ సన్నివేశాల్లోనూ ఆమెను చూపిన విధానంపై విమర్శలు వచ్చాయి. ఈ వివాదం పక్కన పెడితే జూన్ 4న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకూ రూ. 315 కోట్లు రాబట్టింది. అయితే, ఈ సినిమాలో జాన్వీ కపూర్ సీన్స్ తో పాటు సెకండాఫ్ లో కొన్ని పాత్రల ఎండింగ్ సరిగా లేదని కొద్దీ రోజులుగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రేక్షకుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా చిత్ర బృందం ఈ సినిమాలో కొన్ని కీలక మార్పులు చేయబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం.. 'పెద్ది' సినిమా లెంత్, అలాగే కొన్ని సీన్స్ విషయంలో వస్తున్న మిశ్రమ స్పందనను దృష్టిలో ఉంచుకుని మేకర్స్ కొన్ని సీన్లను డిలీట్ చేసి, మరికొన్ని కొత్త సీన్లను జత చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా సెకండాఫ్ లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ పోషించిన 'గౌరినాయుడు' ఎ÷-లాష్‌బ్యాక్ సీన్స్‌ను కొన్నింటిని తొలగించనున్నారట. ఈ సీన్స్ సినిమా ఎ÷-లోను కాస్త నెమ్మదించేలా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అభిమానులకు సర్ప్రైజ్ ఇస్తూ రామ్ చరణ్, జగపతి బాబుల మధ్య ఉండే మరికొన్ని కీలకమైన సీన్లను యాడ్ చేయబోతున్నారట. ఈ మార్పులన్నింటినీ పూర్తి చేసిన తర్వాత చిత్ర యూనిట్ ఈ కొత్త వర్షన్‌ను మళ్లీ సెన్సార్ చేసి థియేటర్లలో పాత వర్షన్ ను తీసేసి, ఈ కొత్త వెర్షన్‌ను అప్‌లోడ్ చేయనున్నారు. ఈ సరికొత్త మార్పులతో ఫుట్ ఫాల్స్ పెరుగుతాయని టీమ్ భావిస్తోంది.



# కింగ్ నాగార్జున వందో మూవీ
## సైలెంట్‌గా షూటింగ్ పూర్తి చేస్తున్న చిత్ర బృందం

టాలీవుడ్ కింగ్ నాగార్జున నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. 'కింగ్ 100', 'లాటరీ కింగ్' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ మైల్‌స్టోన్ చిత్రానికి రా.కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ సైలెంట్‌గా దూసుకుపోతోంది. అంతేకాదు.. షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరుకున్నట్టుగా టాక్. త్వరలోనే చిత్రీకరణ మొత్తాన్ని పూర్తి చేసి, పోస్ట్ ప్రొడక్షన్ పనుల పై ఫోకస్ చేసేందుకు చిత్ర యూనిట్ ఎ÷-లాన్ చేస్తోందట. మరోవైపు మ్యూజిక్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతోందట. వచ్చే నెలలోనే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసే ఆలోచనలో కూడా ఉన్నారట. అంతేకాదు.. అన్ని అనుకున్నట్టుగా జరిగితే ఈ ల్యాండ్‌మార్క్ మూవీని 2026 దసరా పండుగ కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారట. కానీ, ఇప్పటి వరకు అఫీషియల్ అనౌన్స్మెంట్ మాత్రం రాలేదు. అసలు ఈ సినిమా టైటిల్ ఏంటి? నాగార్జున లుక్ ఎలా ఉంటుంది

# రామ్‌చరణ్ నటన మైండ్ బ్లోయింగ్
## జగపతి బాబు పాత్ర అద్భుతంగా ఉంది
## పెద్దిపై బన్నీ ప్రశంసలు



వివాదాల నడుమ బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతున్న 'పెద్ది'పై ప్రశంసలు కూడా పెద్ద ఎత్తున విన్పిస్తున్నాయి. ఇలాంటి టైమ్ లో అల్లు అర్జున్ చేసిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో రచ్చ చేస్తోంది. సినిమా విడుదలై ప్రేక్షకుల నుంచి స్పందన వస్తున్న వేళ, స్వయంగా సినిమా చూసిన బన్నీ తన అభిప్రాయాన్ని పంచుకోవడం ఇండస్ట్రీలో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. 'పెద్ది' చూసిన తర్వాత రామ్ చరణ్ నటన గురించి అల్లు అర్జున్ చేసిన వ్యాఖ్యలు మెగా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. బన్నీ తన పోస్ట్ లో చరణ్ పర్ఫార్మెన్స్ మైండ్ బ్లోయింగ్ గా ఉందని చెప్పారు, అలాగే చెర్రీ పెద్ది పాత్రలో ఇంటెన్స్ గా, సహజంగా, అద్భుతమైన ఫిజికల్ ట్రాన్స్ఫర్మేషన్ తో ఆకట్టుకున్నాడని, డ్యాన్స్ లో కనిపించిన గ్రేస్ అన్నీ కలిసి ఒక పూర్తి స్థాయి నటుడిగా చరణ్ ను మరోసారి నిరూపించాయని పేర్కొన్నారు. ప్రతి అంశంలోనూ చరణ్ అద్భుతంగా రాణించాడని, ప్రస్తుతం అతడికి వస్తున్న ప్రశంసల్లో ప్రతి ఒక్కటి అతడు సంపాదించుకున్నవేనని చెప్పారు. తన సోదరుడి విజయాన్ని చూసి గర్వంగా ఉందని కూడా అల్లు అర్జున్ పేర్కొన్నారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన జగపతి బాబు గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన నటన బలంగా నిలిచిందని చెప్పారు. అలాగే జాన్వీ కపూర్ తో పాటు మిగతా నటీనటులందరికీ అభినందనలు తెలియజేశారు. తెరపై కనిపించే నటీనటులే కాదు, సినిమా కోసం కష్టపడిన టెక్నీషియన్స్, నిర్మాతలు కూడా ప్రశంసలకు అర్హులని చెప్పారు. అయితే అల్లు అర్జున్ పోస్ట్ లో మరో ముఖ్యమైన అంశం దర్శకుడు బుచ్చిబాబు సానాపై చేసిన ప్రశంసలు. ప్రతి పాత్రను ఎలివేట్ చేస్తూనే రామ్ చరణ్ పాత్రను మరింత ఎత్తుకు తీసుకెళ్లినందుకు దర్శకుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పెంపుడు కుక్కను మట్టుపెట్టిన దుర్మార్గుడు
## కన్నీరు పెట్టుకున్న నటి మంజరి ఫడ్నీస్

అపార్ట్‌మెంట్‌లో ఉండే ఓ కుక్కను విచక్షణారహితంగా కొట్టి చంపేశారంటూ నటి మంజరి ఫడ్నీస్ ఆవేదన వ్యక్తంచేశారు. 2019లో తమ సొసైటీలో గుర్తుతెలియని వ్యక్తులు ఓ కుక్కని వదిలివెళ్లారని అప్పటినుంచి దాన్ని 'మైకీ' అని పేరుతో తామే పెంచుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని రోజుల నుంచి అది కనిపించకపోవడంతో పోస్టర్లు కూడా వేసి వెతికామని.. ఈ క్రమంలో సొసైటీకి చెందిన ఓ వ్యక్తి అత్యంత కిరాతకంగా దాన్ని కొట్టి చంపేశారని ఆరోపించారు. భవిష్యత్తులో ఇలా ఎవరూ జంతుహింసకు పాల్పడకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని మంజరి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆమె విలపిస్తూ మాట్లాడుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. భూమి పెడ్నేకర్‌తో పాటు మరికొందరు దీనిపై స్పందించారు. 2004లో ఓ హిందీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మంజరి అల్లరి నరేశ్‌తో కలిసి 'సిద్ధూ ఫ్రమ్ శ్రీకాకుళం', 'శుభప్రదం' చిత్రాల్లో నటించారు. అలాగే ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'శక్తి'లో గౌరిగా కనిపించారు.

--------





# దేశ విభజన ఆధారంగా .. బట్వారా 1947

బాలీవుడ్ యాక్షన్ స్టార్ సన్నీ డియోల్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ హిస్టారికల్ డ్రామా చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటివరకు 'లాహోర్ 1947' అనే వర్కింగ్ టైటిల్‌తో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా పేరును అధికారికంగా 'బట్వారా 1947' గా మారుస్తూ చిత్రబృందం సరికొత్త మోషన్ పోస్టర్‌ను విడుదల చేసింది. దేశ విభజన నాటి భయానక పరిస్థితులు, ద్వేషం మధ్య ఒక వ్యక్తి చూపించిన అసాధారణ ధైర్యం నేపథ్యంలో సాగే ఈ భావోద్వేగభరితమైన చిత్రాన్ని స్వాతంత్య్ర దినోత్సవ కానుకగా 2026, ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. గతంలో 'ఘాయల్', 'దామిని', 'ఘాతక్' వంటి ఇండస్ట్రీ హిట్లను అందించిన స్టార్ డైరెక్టర్ రాజ్‌కుమార్ సంతోషి, సన్నీ డియోల్ కాంబినేషన్‌లో చాలా ఏళ్ల తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన 'ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండటం విశేషం.




# ఆయన నటన గురించి మాటల్లో చెప్పలేను: సంయుక్త మీనన్

మలయాళం, తెలుగు చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న నటి సంయుక్త మీనన్, ప్రముఖ నటుడు విజయ్ సేతుపతిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనతో కలిసి 'స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ఆమె, విజయ్ నటనను ప్రత్యక్షంగా చూడటం ఒక అద్భుతమైన అనుభూతి అని తెలిపారు. ఆయన సెట్‌లో ఉన్నప్పుడు, తెరపై చూసేదానికంటే భిన్నమైన శక్తిని తీసుకొస్తారని ఆమె అభిప్రాయపడ్డారు.విజయ్ సేతుపతితో కలిసి పనిచేయడం గురించి సంయుక్త మాట్లాడుతూ, "నేను విజయ్ సర్‌కు పెద్ద అభిమానిని. ఆయన నటనను దగ్గర నుంచి చూడటం మాటల్లో చెప్పలేను. ఒక పాత్రలోకి ఆయన మారే తీరు చాలా సహజంగా ఉంటుంది. డైలాగ్స్ చెబుతుంటే, అవి నిజంగా తనలో నుంచే వస్తున్నట్లు అనిపిస్తుంది. ఒక సహనటిగా ఆ ప్రక్రియను చూడటం నాకు దక్కిన అదృష్టం" అని వివరించారు.

# విడుదలకు రెడీ అవుతున్న అఖిల్ లెనిన్

అక్కినేని యువ హీరో అఖిల్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ ఊరమాస్ గ్రామీణ ప్రేమకథా చిత్రం జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. టీజర్, సాంగ్స్ రిలీజ్ అయ్యాక ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ప్రీ-రిలీజ్ థియేట్రికల్ బిజినెస్ సర్కిల్స్‌లో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ బిజినెస్ క్లోజ్ అయినట్లు టాక్. రాయలసీమ మినహాయించి మిగిలిన ఆంధ్ర రీజియన్ థియేట్రికల్ హక్కులు దాదాపు రూ. 9 కోట్ల రేషియోలో క్లోజ్ అయింది. అఖిల్ గత చిత్రం ఏజెంట్ బిగ్గెస్ట్ డిజాస్టరా అయినా కూడా 'లెనిన్' స్జబెక్ట్ మరియు ప్రోమోస్ లోని మాస్ అప్పీల్ చూసి బయ్యర్లు ఈ స్థాయి మొత్తాన్ని పెట్టడానికి ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది.ఈ చిత్రంలో అఖిల్ సరికొత్త రఫ్ అండ్ రస్టిక్ లుక్‌లో కనిపిస్తుండగా, ఆయనకు జోడీగా క్రేజీ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది. థమన్ అందిస్తున్న మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. ఈ సినిమాతో అఖిల్ బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కంబ్యాక్ ఇవ్వడం ఖాయమని అక్కినేని అభిమానులు నమ్మకంగా ఉన్నారు. ఆంధ్ర ఏరియాలోనే 9 కోట్ల రేషియోలో బిజినెస్ కదా రాయలసీమ మంచి రేట్ వచ్చే అవకాశం ఉంది. ఇక నైజాంలో అన్నపూర్ణ సొంత డిస్ట్రిబ్యూషన్ పైనే రిలీజ్ చేసే అవకాశం ఉంది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com